ఎడిటర్ : రత్నం నారాయణ

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

7 మార్చి 2025

సంపుటి : 252

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460




## అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

- బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నాం
- బాధ్యతగా ఎపికి సహకారం అందిస్తున్నాం
- మీడియాతో కేంద్రమంత్రి నిర్మలసీతారామన్

విశాఖపట్నం, తరంగాలు

భారత్‌పై అమెరికా సుంకాల మోతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. సుంకాల విషయమై చర్చలకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు -మిగతా 3 లో

# ఎస్సీ వర్గీకరణకు సర్కార్ సై

## ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం

- న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలి
- సచివాలయంలో కొనసాగిన భేటీ
- ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని సీఎం ఆదేశం




హైదరాబాద్, తరంగాలు

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు -మిగతా 3 లో

# కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు



- ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి
- ఎమ్మెల్సీల విజయంతో మా బాధ్యత పెరిగింది
- ప్రజా సమస్యలపై ఇక చట్టసభల్లో నిలదీస్తాం
- సీఎం రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్పాలా
- మీడియా సమవేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ తరంగాలు

: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా -మిగతా 3 లో



## బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు

- బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు

న్యూఢిల్లీ,తరంగాలు

తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంతో కొత్తగా ఎన్నికైన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో కలిసి పనిచేస్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి -మిగతా 3 లో



## ఎస్ఎల్‌బీసీ ఘనటపై నిజాలు దాస్తున్న కాంగ్రెస్

- ప్రమాదం గురించి పట్టించుకోలేదు
- కమీషన్ల కోసమే పనులు
- మాజీమంత్రి కేటీఆర్ ఆరోపణలు

హైదరాబాద్,తరంగాలు

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. -మిగతా 3 లో



## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయకారి ఒప్పందం

- కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజెపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు
- కాంగ్రెస్ మంత్రుల ఘాటు విమర్శలు

హైదరాబాద్ తరంగాలు

ఎమ్మెల్సీ కాంగ్రెస్ ను ఓడించేందుకు బిజెపి, బిఆర్ఎస్ కుట్ర చేసిందని తెలంగాణ ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు -మిగతా 3 లో




## ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ఊరట

- మూడు కేసుల్లో నిర్దోషిగా తేల్చిన కోర్టు

హైదరాబాద్,

మూడు కేసుల్లో రాజా సింగ్‌ను కోర్టు నిర్దోషిగా తేల్చింది. గతంలో విద్వేషపూరిత ప్రసంగం, ఎన్నికల ర్యాలీ, శ్రీరామ నవమి ర్యాలీ అనుమతి ఉల్లంఘనకు సంబంధించిన మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులను విచారించిన నాంపల్లిలోని ప్రత్యేక కోర్టు బీజేపీ శాసనసభ్యుడు టి. రాజా సింగ్‌ను నిర్దోషిగా ప్రకటించింది. -మిగతా 3 లో



## సొరంగంలో నుంచి దుర్గంధం

- కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్
- కార్మికుల జాడ కోసం కొనసాగుతున్న సహాయక చర్యలు
- టన్నెల్‌లోకి సింగరేణి, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు
- సొరంగంలో నుంచి దుర్గంధం
- మట్టి పనులకు ఆటంకం
- ప్రమాద ప్రదేశానికి రోబోలను పంపే యత్నం

మహబూబ్‌నగర్ తరంగాలు

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కార్మికుల ఆచూకీ కోసం కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్‌ను రప్పిస్తున్నారు. ప్రమాదం జరిగి 13 రోజులైనా కార్మికుల జాడ తెలియడం లేదు. రెస్క్యూ టీంలు ప్రాణాలకు తెగించి పని చేస్తున్నాయి. కార్మికుల కోసం చేయని ప్రయత్నాలంటూ లేవు. -మిగతా 3 లో

## జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ

**-తాజా రాజకీయాలపై ఇరు నేతల చర్చ**




హైదరాబాద్, తరంగాలు
తాజా రాజకీయాల నేపథ్యంలో అనూహ్యంగా సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది. అలాగే ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు తదితర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించివుంటారని అనుకుంటున్నారు.

## తాగునీటిని ఇతర అవసరాలకు వాడితే జరిమానా



సిద్దిపేట,తరంగాలు
వాటర్‌బోర్డు సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన వ్యక్తికి అధికారులు జరిమానా విధించిన ఘటన జూబ్లీహిల్స్‌లో బుధవారం చోటుచేసుకుంది. వాటర్‌బోర్డు ఎండీ అశోక్ రెడ్డి పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ ప్రధాన రహదారిపై వెళ్తుండగా రోడ్డు నంబర్ 78లో నీరు లీకేజీ అవుతున్నట్లు గమనించాడు. స్థానిక జీఎం హరి శంకర్‌ను పరిశీలించాలని ఆదేశించారు. దీంతో ఆయన మేనేజర్‌తో కలిసి అక్కడికి వెళ్లి చూడగా ఓ వ్యక్తి వాటర్‌బోరు సరఫరా చేసే నీటితో బైక్‌ను కడుగుతున్నాడు. ఈ విషయాన్ని ఎండీకి వివరించగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడికి నోటీసు అందించి రూ.వెయ్యి జరిమానా విధించారు. తాగునీటి కోసం ఉద్దేశించిన రక్షిత నీటిని వాహనాలను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్, ఇళ్ల పరిసరాలను కడగడానికి వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## ప్రేమను నిరాకరించడంతో చొప్పదండిలో ప్రేమికుల ఆత్మహత్య



కరీంనగర్ తరంగాలు
ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నగరంలోని చొప్పదండి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం..చొప్పదండి మండలం చిట్యాలపల్లికి చెందిన కొండపర్తి అరుణ్ కుమార్ (24), అదే మండలం భూపాలపట్నంకు చెందిన నాంపెల్లి అలేఖ్య (22) గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. దగ్గరి బంధువులు కూడా అయిన వీరు అలేఖ్య తల్లి దండ్రులకు తమ ప్రేమ విషయాన్ని తెలిపారు. అయితే అలేఖ్య తల్లిదండ్రులు కొంత కాలం క్రితం అరుణ్ ఇంటికి వెళ్లి మీ అబ్బాయికి మా అమ్మాయిని ఇస్తామని ఆయన తల్లి దండ్రులను అడిగారు. అరుణ్ తల్లిదండ్రులు ఇప్పుడే పెండ్లి చేయమని చెప్పారు. అప్పటి నుంచి ఈ రెండు కుటుంబాలు కాస్త దూరంగా ఉంటున్నాయి. ఈ మధ్య అలేఖ్యకు వేరే సంబంధం చూసి పెండ్లి నిశ్చయం చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరు ప్రేమికులు మనస్థాపానికి గురయ్యారు. బుధవారం కాలేజీకి వెళ్లి సర్టిఫికెట్లు తెచ్చుకుంటానని భూపాలపట్నం నుంచి అలేఖ్య కరీంనగర్‌కు వచ్చి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అరుణ్ వద్దకు వెళ్లింది. అక్కడి నుంచి ఇద్దరు కలిసి స్థానిక వావిలాలపల్లిలో అరుణ్ అద్దె గదికి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని కరీంనగర్ త్రీ టౌన్ సీఐ తెలిపారు. అరుణ్ తండ్రి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

# అడుగంటుతున్న భూగర్భ జలాలు



పెద్దపల్లి -తరంగాలు
రోజురోజుకూ భూగర్భ జలాలు పడిపోతున్నాయి. దీంతో ఒక వైపు బోర్లు ఎత్తిపోతుండగా.. మరో వైపు బావుల్లో నీరు అడుగంటి పోతున్నాయి. దీంతో సాగు కష్టాల్లో, ఆర్థిక నష్టాల్లో రైతులు కూరుకుపోతున్నారు. నిన్న మొన్నటి వరకు పెద్దపల్లి జిల్లాపై కుండగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చుక్కనీరు లేకపో వడంతో బోర్లు, బావులు అడుగంటుతున్నాయి. దీంతో రైతులు తిరిగి బోర్లు వేసుకోవడం, బావులను పూడిక తీయడం లాంటి పనులను చేపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. తలాపున పారుతున్న గోదావరి నీ సేను నీ సెలుక ఎడారి అని స్థానిక కవి రచయిత మల్లావజ్జల సదాశివుడు మూడు దశాబ్దాల క్రితం తెలంగాణ సాగు నీటి కష్టాలను ఏకరువు పెట్టగా పదేళ్ల తర్వాత తిరిగి అదే పరిస్థితులు నెలకొనడంతో కాంగ్రెస్ పాలన వచ్చింది కష్టాలను వెంట బెట్టుకొని వచ్చిందనే విధంగా పాలన సాగుతుండటంతో రైతుల్లో అసహనం వ్యక్తం అవుతున్నది. పెద్దపల్లి జిల్లాలోని మంథని, ముత్తారం, పాలకుర్తి, అంతర్గాం, ధర్మారం మండలాల్లో భూగర్భ జలాలు పడిపోతున్నాయి. 2023 ఫిబ్రవరి నెలలో భూగర్భజలాలు 5.47మీటర్ల లోతులో ఉండగా 2024ఫిబ్రవరి మాసంలో 5.09మీటర్ల లోతులో, 2025 ఫిబ్రవరి మాసంలో 5.44మీటర్ల లోతులోకి పడిపోయాయి. బీఆర్ఎస్ పార్టీతో కక్షతో కాళేశ్వరంను పక్కన పెట్టి తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా ముంచుతున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో మోటార్లతో పని లేకుండానే కాలువల్లో సాగు నీరు పారిందని, కాళేశ్వరం గేట్లు ఎత్తడంతో బోర్లన్నీ ఎత్తిపోయి బోర్లల్లో కూడా చుక్క నీరు రావడం లేదని మూడేళ్ల దాకా ఇక సాగు అంతేనా..? అలాగైతే తాము ఎలా బ్రతుకుతామని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అంతుచిక్కని వ్యాధితో 13 మంది మృతి



ఛత్తీస్‌గఢ్, తరంగాలు
రాష్ట్రంలోఅంతుచిక్కని వ్యాధి కారణంగా సుక్మా జిల్లాలోని ఓ మారుమూల గ్రామంలో నెల రోజుల వ్యవధిలోనే 13 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్రమత్తమైన అధికారులు గ్రామంలోని 80 మంది బ్లడ్ శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపారు. ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న చిన్న గ్రామం ధనికొర్తలో ఈ ఘటన వెలుగు చూసింది. గ్రామంలో దాదాపు ప్రతి ఇల్లూ ఈ వ్యాధికి ప్రభావితమైంది. ఈవ్యాధి కారణంగా ఇప్పటి వరకూ 13మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మరణానికి ఖచ్చితమైన కారణం మాత్రం తెలియరాలేదు. బాధితులంతా వారి మరణానికి ముందు తీవ్రమైన ఛాతీ నొప్పి, ని రంతర దగ్గుతో బాధపడినట్లు తెలిసింది. అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు ఆ గ్రామానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి స్థానికులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. 80మంది స్థానికుల బ్లడ్ శాంపిల్స్‌ను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. ఈ అంతుచిక్కని వ్యాధితో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అయితే సుక్మా చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కపిల్ దేవ్ కశ్యప్ మాత్రం.. ఈ మధ్య కాలంలో ఐదు మరణాలే నమోదైనట్లు చెప్పారు. వృద్ధాప్య సంబంధిత కారణాలతో జిల్లా ఆసుపత్రిలో ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు తెలిపారు. మరో ఇద్దరి మరణాలకు గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు.

# రెచ్చగొట్టే చర్యలను ఖండిస్తున్నాం



న్యూఢిల్లీ,తరంగాలు
భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లండన్ పర్యటనలో భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆయనపై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడికి యత్నించడం కలకలం రేపుతోంది. ఈ అంశంపై భారత్ తాజాగా స్పందించింది. భద్రతాలోపంపై విదేశాంగ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. రెచ్చగొట్టే చర్యలను ఖండిస్తూ.. గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. 'విదేశాంగ మంత్రి జైశంకర్ యూకే పర్యటనలో చోటు చేసుకున్న భద్రతా ఉల్లంఘన ఫుటేజీని మేం చూశాము. వేర్పాటువాదులు, తీవ్రవాదుల రెచ్చగొట్టే చర్యలను, ప్రజాస్వామ్య స్వేచ్ఛ దుర్వినియోగం కావడాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇలాంటి సందర్భాల్లో ఆతిథ్య దేశం వారి దౌత్యపరమైన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చాలి. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటుందని మేం ఆశిస్తున్నాం' అని ప్రకటనలో పేర్కొంది. కాగా, జై శంకర్ ఈనెల 4న యూకే పర్యటకు వెళ్లిన విషయం తెలిసిందే. ఐదు రోజుల పర్యటనలో భాగంగా 9వ తేదీ వరకూ అక్కడే ఉండనున్నారు. ఈ నేపథ్యంలో పలు సమావేశాలకు హాజరవుతున్నారు. బుధవారం రాత్రి లండన్‌లోని ఛాతమ్ హౌస్ లో నిర్వహించిన అధికారిక సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు ముగించుకొని బయటకు వచ్చిన సమయంలో కొందరు ఖలిస్థానీ అనుకూల వ్యక్తులు దుశ్చర్యకు పాల్పడ్డారు. ఖలిస్థానీ జెండాలను ప్రదర్శిస్తూ భారత్, కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ గుంపులోని ఓ వ్యక్తి భారత జెండాను చేత పట్టి మంత్రి కారుకు అత్యంత సమీపంలోకి దూసుకొచ్చాడు. జాతీయ జెండాను అవమానించేలా ప్రవర్తించాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వారిని అడ్డుకున్నారు. కారువైపు దూసుకొచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# మెగా డిఎస్సీకి అనుగుణంగా ఉచిత కోచింగ్

**-బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ: మంత్రి సవిత**

అమరావతి,తరంగాలు
మెగా డీఎస్సీ నోటిఫికేషన్ త్వరలో వెలువడనున్న నేపథ్యంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో త్వరలో ఉచిత ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్ ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ నెల 10 తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ కు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఇంటి వద్ద నుంచే ఆన్ లైన్ ద్వారా డీఎస్సీ కోచింగ్ పొందవొచ్చునన్నారు. బీసీ, ఈబ్ల్యూఎస్ సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులన్నారు. అభ్యర్థులు టెట్ లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఎంతమందికైనా ఆన్ లైన్ ద్వారా ఉచిత శిక్షణివ్వడానికి తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ జిల్లాలకు చెందిన జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులను సంప్రదించాలని ఆ ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

# అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

(మొదటి తరువాయి)

జరుపుతున్నారని చెప్పారు. భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక వేత్తలు, వివిధ వర్గాల మేధావులతో కేంద్ర బడ్జెట్‌పై విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏపీకి కేంద్రంతో ముడిపడిన ప్రతి ప్రాజెక్టుకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నట్టు పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. 'ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుందన్నారు. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు. రోడ్డు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు. ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది' అని ఆర్థిక మంత్రి వివరించారు.కేంద్ర ప్రభుత్వంగా కాదు.. మా బాధ్యతగా ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందిస్తున్నాం అని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..అన్నారు.. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత దేశ వ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నాం. మొదట ముంబైలో.. రెండో చర్చ విశాఖ లో నిర్వహించాం అన్నారు.. విశాఖలో బ్జడెట్ పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నాం అన్నారు.. ఇక, పోలవరం ప్రాజెక్ట్ కి అధిక ప్రాధాన్యత ఇచ్చాం.. కేంద్ర ప్రభుత్వంగా కాదు, మా బాధ్యతగా సహకారం అందిస్తున్నాం అన్నారు.. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ కు ఎక్కువ మొత్తం కేటాయించాం.. స్టీల్ ఎ÷-లాంట్ ను పునరాభివృద్ధి చేయడానికి 11 వేల కోట్ల సహకారం అందిస్తున్నాం.. పారిశ్రామిక కారిడార్ కు.. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నాం. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నాం అన్నారు. అయితే, సాంకేతిక సమస్యలు వలన పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందన్నారు నిర్మలా సీతారామన్.. విభజన సమయంలో పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చాము. ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం. అది జాతీయ ప్రాజెక్ట్ అని స్పష్టం చేశారు.. ఇక, 12 లక్షలు వరకు టాక్స్ కట్టే అవకాశం లేకుండా వెసులుబాటు ఇచ్చాము. సర్వీస్ సెక్టార్ లో నిర్దిష్టమైన ఆదాయం వస్తుంది. ఇతర దేశాలు తరహాలో మన దేశం అభివృద్ధి చెందాలి అంటే ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు.. మరోవైపు.. నేను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించాను. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నాము. ఆత్మ నిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు చేపట్టకపోతే వినాయక చవితికి విగ్రహం తయారుచేసే మట్టిని కూడా ఇతర దేశాలు నుంచి తెచ్చుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.. విశాఖకు సమీపంలో ఫార్మా రంగం అభివృద్ధికి బల్క్ డ్రాగ్ పరిశ్రమలు విస్తృత పరిచామని వెల్లడించారు..

ఖీజీట ఒబెనీ: ÷తిసబీపజ్గీ÷జీ: శ్రీవారి భక్తులకు శు భవార్త.. అన్నప్రసాదం మెనూలో అదనంగా చేరిన గారె.. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో సుంకాలు పెరిగే అవకాశం ఉందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి అక్కడ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు. అమెరికా సుంకాల పెంపు ప్రభావం మన దేశ ఆర్థిక స్థితి మీద పడుతుందన్నారు.. నూతన పద్ధతులు ద్వారా ఆదాయపను చెల్లింపు విధానం అనేది పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన మార్గంగా చేశామని తెలిపారు.. మూడు కోట్ల మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారు.. కొత్త పన్ను వెసులుబాటు ద్వారా ఈ సంఖ్య మరింత తగ్గుతుందని ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

# కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు

(మొదటి తరువాయి)

బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్దీ నెలల్లోనే కాంగ్రెస్ తో సమానంగా తెలంగాణ సమాజం బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు స్థానాల్లో రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయని గ్రహించే రాష్ట్ర ప్రజలు బీజేపీని గెలిపించారని కిషన్ రెడ్డి అన్నారు. రెండు ఎమ్మెల్సీల విజయంతో బీజేపీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి బీజేపీపైన ఆనేక తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో బీజేపీని గెలిపించారని.. కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని కిషన్ రెడ్డి అన్నారు. శాసన మండలి, సభలో ప్రజల సమస్యలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం అన్నారు. శాసన మండలి, సభలో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు వినిపిస్తాం. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరండమని తాము అనడం లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటివరకైనా నెరవేర్చాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ గిఫ్ట్ మాకు అవసరం మాకు లేదు.. రాహుల్ గాంధీకి ఇచ్చుకోండి. తెలంగాణ ప్రజలు మాకు గిఫ్ట్ ఇస్తున్నారు.. ఇస్తారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని కిషన్ రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గాలి మాటలకు సమాధానం చెప్పాలా అని షన్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి నాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. ఆ ఆరోపణలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారు. ప్రజా తీర్పు.. కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టులాంటిదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఆ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాం. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఇద్దరు ఎమ్మెల్సీలను కిషన్ రెడ్డి అభినందించారు.

# బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయకారి ఒప్పందం

(మొదటి తరువాయి)

విమర్శించారు. ఎమ్మెల్సి ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై గాంధీభవన్ లోఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి, బిఆర్ఎస్ కలిసి రంజాన్ గిఫ్ట్ ఇచ్చాయా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కలిసి పని చేశాయని బిఆర్ఎస్ బలం అంతా పెట్టి బిజెపికి సపోర్ట్ చేసిందని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఆ రెండు పార్టీలు కలిసి ఓడించాయని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఇచ్చామని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చానన్నారు. తాము బిజెపికి ఎన్నో గిఫ్టులు ఇచ్చామని, త్వరలోనే రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లడుతూ.. కాంగ్రెస్‌ను ఓడించడానికి భాజపా, భారాస కలిసి పనిచేశాయన్నారు. పట్టభద్రులకు నైపుణ్యాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా, భారాస రెండూ కలిసే కాంగ్రెస్‌ను ఓడించాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎమ్మెల్సీ ఫలితాలపై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'అభ్యర్థిని పెట్టకుండా భాజపాతో కలిసి భారాస కుమ్మకయ్యిందని అన్నారు. ఈ రెండు పార్టీలు ఒకటే అని తేలిందన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారిద్దరు ఎవరికి ఓటేశారో చెప్పాలి. తక్కువ ఓట్లతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఈ ఓటమిపై సమీక్షించుకుంటామని అన్నారు. ఇదిలావుంటే అంబర్‌పేటలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. నియోజకవర్గంలో బాగ్ అంబర్‌పేట, నల్లకుంట, బర్కత్‌పురా ప్రాంతాల్లో రూ.4.90 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపి కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్, అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రోహిన్ రెడ్డి పలువురు నేతలు, అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడారు?బిఆర్ఎస్ పాలనలో రాష్టంలో ఆర్థిక విధ్వసం జరిగిందని అన్నారు. రాష్టాల్ర అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరారు. రాష్టాభ్రివృద్ధికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించట్లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు కిషన్ రెడ్డి అడ్డొస్తున్నారని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ఊరట

(మొదటి తరువాయి)

మంగళ్‌హాట్, షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో ఈ కేసులు నమోదయ్యాయి. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై 2022లో పోలీసులు పీడీ యాక్ట్ పెట్టారు. 2022 ఫిబ్రవరి 19న మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు ఆధారంగా పీడీ యాక్ట్ ప్రయోగించారు. అరెస్టు చేసి, చర్లపల్లి జైలుకు తరలించారు. రాష్ట్రంలోనే తొలిసారి ఒక ఎమ్మెల్యేపై పీడీ యాక్ట్ ప్రయోగించడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. మతపరమైన కామెంట్లు చేశారనే ఆరోపణలతో రాజాసింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ టైమ్?లో 41 సీఆర్‌పీసీ నోటీసులు ఇవ్వలేదని,



సుప్రీంకోర్టు గైడ్?లైన్స్ పాటించలేదని రాజాసింగ్ రిమాండ్‌ను నాంపల్లి కోర్టు తిరస్కరించింది. ఆయనను విడుదల చేయాలని ఆదేశించింది. రాజాసింగ్ రిమాండ్ రిజెక్ట్ కావడంతో పోలీసులు లీగల్ ఒపీనియన్ తీసుకున్నారు. ఆయనపై లోగడ నమోదైన కేసులను కొత్తగా పరిశీలించారు. పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు అనుకూలంగా మంగళ్‌హాట్, షాహినాయత్ గంజ్ స్టేషన్లలో నమోదైన కేసులు గుర్తించారు. తాజాగా ఈ కేసుల్లో రాజా సింగ్ నిర్దోషిగా తేలారు.

# ఎస్సీ వర్గీకరణకు సర్కార్ సై..

(మొదటి తరువాయి)

దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ కొనసాగింది. మాల, మాదిగ, డక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు. మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించార

# ఎస్ఎల్‌బీసీ ఘనటపై నిజాలు దాస్తున్న కాంగ్రెస్

(మొదటి తరువాయి)

కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు. ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయయని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మొత్తం కేబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ రెండు నివేదికల అంశంపై స్పష్టతను ఇవ్వాలని.. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది మంది కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజల తరపున ఈ అంశంపై పూర్తి వివరాలు విడుదల చేయాలని కేటీఆర్ అడిగారు. ఈ ప్రమాదానికి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు

(మొదటి తరువాయి)

గర్విస్తున్నానన్నారు. కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గపు ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. కొమరయ్య విజయం రెండు రోజుల క్రితమే ఖరారుకాగా, పట్టభద్రుల ఫలితం బుధవారం వెలువడింది. కాగా, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. రెండో ప్రాధాన్య ఓట్లతో అంజిరెడ్డి గెలుపొందారు. రెండు రోజుల పాటు జరిగిన కౌంటింగ్ ప్రక్రియ అడుగడుగునా ఉత్కంఠ రేపింది. బీజేపీ-కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య 'నువ్వానేనా' అన్నట్టుగా గెలుపు దోబూచులాడింది. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పట్టభద్రుల స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 28,686 ఓట్లు చెల్లలేదు.వీటిలో 75,675 బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి, 70,565 కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి, 60,419 ఓట్లు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వచ్చాయి. నిబంధనల ప్రకారం మొదటి ప్రాధాన్యతలోనే 1,11,672 ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా ప్రకటించాలి. కానీ మొదటి ప్రాధాన్యంలో ఏ అభ్యర్థికి కూడా అన్ని ఓట్లు రాలేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్లు లెక్కించారు. మొత్తం 56 మంది పోటీచేయగా, రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించేందుకు గాను 54 మందిని ఎలిమినేట్ చేస్తూ వచ్చారు. చివరకు బీజేపీ అభ్యర్థికే అత్యధిక ఓట్లు వచ్చాయి. గెలుపు కోటాకు అవసరమైన ఓట్లు రాకపోయినా 5వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యం ఉండడంతో మూడో ప్రాధాన్యానికి వెళ్లకుండా అంజిరెడ్డి గెలిచినట్టు అధికారులు ప్రకటించారు.

# సొరంగంలో నుంచి దుర్గంధం

(మొదటి తరువాయి)

సిబ్బందికి రోజుకో సమస్య ఎదురవుతోంది. లోపల శానిటేషన్ సమస్య తలెత్తుతోంది. ఊట నీరు, మట్టి పేరుకు పోయి ప్రమాద స్థలం కాంక్రీట్‌గా మారింది. దీంతో మట్టిని వెలికి తీయడం కష్టంగా మారింది. టీబీఎం మిషన్ దగ్గర సొరంగం కూలుతుందనే భయాందోళన నెలకొంది. అందుకే ప్రభుత్వం రోబో టెక్నాలజీతో కార్మికులను రక్షించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఎన్వీ రోబో టెక్నాలజీ బృందాలను సొరంగంలోకి పంపి పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ఏ పనికి ఎటువంటి రోబో వాడాలో నిషితంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే రోబోలు రంగంలోకి దిగుతాయి. ఐటీ నిపుణుల బృందంతో టన్నెల్‌లోకి వెళ్లిన సింగరేణి, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు అక్కడి పరిస్థితులను పరిశీలించి కార్మికులను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నాయి. పరిస్థితులను ఎప్పటికప్పుడూ గమనిస్తూ సహాయక బృందాలకు దిశానిర్దేశం చేస్తున్న డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ పర్యవేక్షణలో నిర్విరామంగా పనులు సాగుతున్నాయి. టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు కేరళ నుంచి ప్రత్యేకంగా క్యాడవర్ డాగ్స్‌ను రప్పిస్తున్నట్టు అరవింద్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం టన్నెల్ వద్ద జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి ఐటీ నిపుణులు, సింగరేణి సాంకేతిక నిపుణులు, సైనిక అధికారులు, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## సంపాదకీయం


# బీమా పాలసీలపై జిఎస్టీ దందా !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిదశ ముగిసింది. మలిదశ సమావేశాలు మార్చి పదినుంచి పక్షం రోజులు జరుగనున్నాయి. ఇవే అత్యంత కీలకమైన రోజులు. విపక్షానికి ఇది నిజంగా పరీక్షాకాలం. వారు అనేకానేక సమస్యలను లేవనెత్తడానికి అవకాశం కొనితెచ్చుకోవాలి. గొడవలతో బాయ్‌కాట్లతో సమస్యలు పరిష్కారం కావు. ఇందులో అత్యంత ప్రధానమైనది జిఎస్టీ అని గుర్తించాలి. జిఎస్టీతో పేద, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న బాదుళ్లను చర్చించాలి. ఎందుకంటే అధికార పార్టీ కాబూలీవాలాల లాగా వసూళ్లకు తెగిస్తోంది. పదేళ్ళుగా పోరాటం చేస్తే..ఆదాయపు పన్నును 12 లక్షలకు చేర్చినా అందులోనూ మెలికలే పెట్టారు. మధ్యతరగతి ప్రపజలపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఆర్థిక అంశాలపై పార్లమెంట్‌లో చర్చించడం లేదు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూడా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి మాత్రమే తమ వాదనలు చేస్తోంది. బిజెపి ఎంపిలు కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టి పెట్టుకోవడం లేదు. కుక్కిన పేనుల్లా మోడీ ముందు మోకరిల్లుతున్నారు. ఆహా మోడీ..ఓహో మోడీ అంటూ భజనలు చేయడానికే సమయం కేటాయిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడా చర్చ చేయడం లేదు. ఎవరైనా చర్చించినా దానిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎదురుదాడితో విపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. జిఎస్టీపై గత పార్లమెంట్ సమావేశాల్లో ఆమె చేసిన ఎదురుదాడి ప్రసంగమే ఇందుకు నిదర్శనం. జీవిత, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంలపై కేంద్ర ప్రభుత్వ 18 శాతం జిఎస్‌టి విధించడం అత్యంత దుర్మార్గం. ఆపద వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఆ కష్టాన్ని సైతం ఖజానాను నింపుకోవడానికి మార్గంగా చూడటం అమానుషం! సొంత పార్టీ నుండే వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, సీనియర్ నేతలే ఈ నిర్ణయాన్ని తప్పు పడుతున్నా మోడీ ప్రభుత్వం మాత్రం కష్టకాలంలోనూ ప్రజల మూలుగులను పీల్చి పిప్పి చేయాలనే భావిస్తోంది. అందుకే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని టాక్స్ టెర్రరిజంగా అభివర్ణిస్తున్నాయి. జిఎస్‌టిలో వివిధ వస్తువులు, సేవలపై సున్నా నుండి గరిష్టంగా 28 శాతం వరకు పన్నులు విధించవచ్చు. ఈ పట్టికలో చివరి నుండి రెండవ స్థానంలో ఉన్న 18 శాతం జిఎస్‌టిని బీమాపై పాలసీలపై విధిస్తున్న కేంద్రం బంగారం పై మూడు శాతం, వజ్రాలపై 0.25 శాతం మాత్రమే పన్ను వసూలు చేస్తుండటం గమనార్హం. కొన్ని సంవత్సరాలుగా బీమా కంపెనీలు రకరకాల కారణాలు చెబుతూ ప్రీమియం మొత్తాలను ఇష్టా రాజ్యంగా పెంచుతున్నాయి. ఈ పెంపును నియంత్రించే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదు. రెండు సంవత్సరాల క్రితం 22 సంవత్సరాలున్న ఒక వ్యక్తి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తానికి పది వేల రూపాయలు ప్రీమియంగా చెల్లించే పరిస్థితి ఉంటే, గతేడాది ఆ ప్రీమియం 15 వేల రూపాయలకు చేరింది. ఇదే తలకు మించిన భారంగా మారుతుండటంతో అనేక మంది తమ పాలసీలను రద్దు చేసుకుం టున్నారు. ఇప్పుడు 18 శాతం జిఎస్‌టి విధించడంతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా దీనిని లేవెనెత్తినా..ఆయనను ఈగలాగా తీసిపారేశారు. ఆయన సూచనలకు విలువనివ్వలేదు. దీంతో పాలసీలపై పడే భారం మరింత పెరుగుతుం దన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా ఉన్నప్పటికీ రోగగ్రస్థ దేశంగా మారే ప్రమాదం ఉంది. ఆరోగ్య పాలసీలను పక్కన పెట్టి ప్రభుత్వం ఇచ్చే ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆరోగ్యశ్రీలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇది కాస్తా కార్పోరేట్ ఆస్పత్రులను ప్రోత్సహించేలా మారుతోంది. నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తున్న పాలక వర్గాలు ఒక వ్యూహం ప్రకారం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. వైద్య సేవల కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడక తప్పని స్థితిని సామాన్యులకు కల్పించాయి. ప్రైవేటు రంగానికి లాభాల లెక్కలే కీలకం కావడంతో వైద్యం సాధారణ ప్రజలకు అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వ వైద్య రంగాన్ని తిరిగి పట్టాలెక్కిస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి అమలుకు నోచుకోవడం లేదు. ఈ పరిస్థితే వైద్య రంగంలో బీమా ఆవశ్యకతను పెంచాయి. గతేడాది ప్రారంభంలో దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ సంస్థ టి.బి రోగులపై ఒక సర్వే నిర్వహించగా 30 నుండి 61 శాతం మంది ఆర్థిక సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో చికిత్సను తీసుకోలేకపోయారని తేలింది. వీరికి ఆరోగ్య బీమా ఉండి ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదని ఆ సంస్థ పేర్కొంది. ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాలు అనేక రాష్ట్రాల్లో అమలవుతున్నప్పటికీ దేశ వ్యాప్తంగా 2021 గణాంకాల ప్రకారం 40 కోట్ల మంది ఎటువంటి ఆరోగ్య బీమా లేకుండా ఉన్నారు. మరోవైపు ప్రభుత్వ బీమా పథకాలకు నిధుల కొరత వెంటాడుతుండటంతో అనేక రాష్ట్రాల్లో కార్పొరేట్ ఆస్పత్రులు వైద్య సేవలను నిరాకరిస్తున్నాయి. తాజా గణాంకాల ప్రకారం నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ బారిన పడి దేశంలో ఏటా 58 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. మెర్సర్ మార్ష్ బెనిఫిట్స్ (ఎమ్ఎమ్‌బి) హెల్త్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం ఆసియా ఖండంలోని మెడికల్ క్లయిమ్‌లలో 55 శాతం క్యాన్సర్, 43 శాతం రక్తప్రసరణ వ్యవస్థ ఆధారిత వ్యాధులు ఉంటున్నాయి. మన దేశంలోనూ దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. జీవన శైలిలో మార్పులు, పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలను కొనుగోలు చేయడం తప్పనిసరి అవసరంగా మారింది. ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంల పైనే ప్రభుత్వానికి గత ఆర్థిక సంవత్సరంలో 8,263 కోట్ల రూపాయలు వసూలైందని ఆనాటి కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో తెలిపారు. అది చాలదన్నట్లు మరింతగా ప్రజల నుండి వసూళ్లు చేయాలని కేంద్రం భావిస్తోంది. 18 శాతం జిఎస్‌టి విధించడం ద్వారా ఏటా 24 వేల కోట్ల రూపాయలు కేంద్ర బొక్కసానికి చేరుతున్నాయని అంచనా! ప్రజల రక్త మాంసాలతో ఖజానాను నింపాలని చూడటం సబబు కాదు. దుర్మార్గమైన ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరిచుకోవాలి. దీనిపై పోరాటం ఒక్కటే శరణ్యం. లేదా దీనిపై కేంద్రమే ఓ నిర్ణయం తీసుకుని జీవితబీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్టీ ఎత్తేయాలి. పేద, మధ్య తరగతి ప్రజలు రక్తమాంసాలు వెచ్చించి కడుతున్న పాలసీలపై జిఎస్టీ విధించడం దుర్మార్గం కాక మరోటి కాదని మోడీ ప్రభుత్వం గుర్తించాలి.

# డిజిటల్ విప్లవంతో వికసిత భారతం

మహారాష్ట్రలోని బారామతిలో, ఒక చిన్న రైతు కృత్రిమ మేధ (ఏఐ) ఉపయోగించి వ్యవసాయం రూపురేఖల్ని మార్చివేస్తున్నాడు. ఈ అసాధారణ ప్రయత్నం ఇపుడు మన కళ్ల ఎదుట రూపుకడుతున్నది. ఎరువుల వాడకం తగ్గిపోయింది. నీటిని సమర్థంగా వినియోగిస్తున్నారు. అలాగే అధిక దిగుబడీ సుసాధ్యం అయింది. ఇదంతా ఏఐ వల్లనే!భారతదేశంలో ఏఐ సృష్టిస్తున్న విప్లవంలో ఇది ఒక భాగం మాత్రమే. అధునాతన సాంకేతికతలు, ఆవిష్కరణలు ఇక ఎంతమాత్రం ప్రయోగశాలలకే పరిమితం కావు. సాధారణ పౌరుల జీవితాలను అవి సమూలంగా మార్చివేస్తున్నాయి. రేపటి రోజున జరగబోయే పెనుమార్పులకు బారామతి రైతు కథ ఒక సూక్ష్మరూపం – అంటే.. 2047 వికసిత భారత్ దిశగా మనం వేస్తున్న తొలి అడుగులు. డిజిటల్ గమ్యం దిశగా మన ప్రయాణం వేగవంతమవుతోంది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ), ఏఐ, సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ తయారీపై ప్రధానంగా దృష్టిసారించిన భారత్ తన డిజిటల్ భవిష్యత్తును స్వయంగా రూపొందించుకుంటున్నది. దశాబ్దాలుగా సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న భారత్, ఇప్పుడు హార్డ్‌వేర్ తయారీలో కూడా పెద్ద అంగలు వేస్తూ ముందుకు సాగుతోంది.ప్రపంచ ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ పాత్రను బలోపేతం చేస్తూ ఐదు సెమీకండక్టర్ ప్లాంట్లు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. నేడు భారతదేశం ప్రధాన ఎగుమతుల్లో తొలి మూడూ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులే. అలాగే ఈ సంవత్సరం మరో అద్భుతం జరగబోతున్నది. మొట్టమొదటి 'మేక్ ఇన్ ఇండియా' చిప్‌ను మనం ఆవిష్కరించబోతున్నాం.

**ఏఐ రూపకల్పన:** కంప్యూట్, డేటా, ఆవిష్కరణలు : సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ దన్నుగా, భారతదేశపు సాంకేతిక విప్లవాన్ని డీపీఐ ముందుకు తీసుకువెళుతోంది. భారత్ తనదైన ఏఐ సాంకేతికత వ్యవస్థ ద్వారా దానిని ప్రజాస్వామ్యీకరిస్తూ అందరికీ అందుబాటులోకి తెస్తోంది. ఈ విషయంలో 18,000లకు పైగా గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్లు (జీపీయూలు) గల భారత కామన్ కంప్యూట్ సౌకర్యం కీలక మైలురాయిగా నిలుస్తుంది. గంటకు 100 రూపాయల కంటే తక్కువ ధరకు అందుబాటులో ఉండడం ద్వారా, పరిశోధకులు, అంకురసంస్థలు, విద్యావేత్తలు, ఇతర సంబంధిత వ్యక్తులకు అత్యాధునిక పరిశోధనలను అందుబాటులోకి తెచ్చింది. ముఖ్యమైన ప్రాథమిక నమూనాలు, అనువర్తనాలు సహా ఏఐ%-%ఆధారిత వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి జీపీయూలను సులభంగా వినియోగించేందుకు ఇది వీలు కల్పిస్తుంది. వైవిధ్యమైన, అధిక -నాణ్యమైన డేటాతో ఏఐ నమూనాలకు శిక్షణ ఇవ్వడానికి భారత్ పెద్ద ఎత్తున వ్యక్తిగతేతర అనామక డేటాసెట్‌లను రూపొందిస్తోంది. పక్షపాతాన్ని తగ్గిస్తూ, ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి ఇది ఎంతగానో సహాయపడుతుంది, అలాగే ఇది ఏఐ వ్యవస్థలను మరింత విశ్వసనీయంగా, సమగ్రంగా



అందరికీ చేరుస్తుంది. ఈ డేటాసెట్‌లు వ్యవసాయం, వాతావరణ అంచనాలు, ట్రాఫిక్ నిర్వహణ వంటి వివిధ రంగాల్లో ఏఐ -ఆధారిత పరిష్కారాలను రూపొందించేందుకు వీలు కల్పిస్తాయి. భారత అవసరాలకు అనుగుణంగా లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎమ్‌లు), సమస్యకు సంబంధితమైన నిర్దిష్ట ఏఐ పరిష్కారాల వంటి సొంత ప్రాథమిక నమూనాల అభివృద్ధిని భారత ప్రభుత్వం అందిస్తుంది. ఏఐ పరిశోధనను ప్రోత్సహించడం కోసం అనేక ఎక్సలెన్స్ కేంద్రాలు కూడా ఏర్పాటయ్యాయి. డిజిటల్ ఆవిష్కరణల కోసం భారత డీపీఐ ఒక బ్లూప్రింట్ : డీపీఐ కోసం భారత్ తొలిసారిగా చేసిన కృషి ప్రపంచ డిజిటల్ రంగాన్ని గణనీయంగా మార్చివేసింది. కార్పొరేట్ లేదా ప్రభుత్వ నియంత్రిత నమూనాల మాదిరిగా కాకుండా, భారత్‌లోని అద్భుతంగా చేపట్టిన ప్రభుత్వ -ప్రైవేట్ విధానం ద్వారా ఆధార్, యూపీఐ, డిజీలాకర్ వంటి ప్లాట్‌ఫారమ్‌లను నిర్మించడానికి ప్రభుత్వ నిధులను ఉపయోగిస్తున్నారు. ప్రైవేట్ రంగంలోని నిపుణులు డీపీఐ ఆధారంగా- వినియోగదారుల హితమైన, అప్లికేషన్ ఆధారిత పరిష్కారాలను రూపొందిస్తూ అద్భుతంగా ఆవిష్కరణలు చేస్తున్నారు. యూపీఐ, డిజీలాకర్ వంటి ఆర్థిక, పాలనాపరమైన వేదికలను అద్భుతమైన పరిష్కారాలతో ఏకీకృతం చేస్తున్నారు. ఈ నమూనా ఇప్పుడు ఏఐ శక్తితో మరింత బలోపేతం అవుతున్నది. జీ20 సదస్సులో భారత డీపీఐ విధానం పట్ల ప్రపంచం అంతా ఆసక్తి వ్యక్తం చేసింది. ఈ నమూనాను అనుసరించాలనే కోరికను వివిధ దేశాలు వ్యక్తం చేశాయి. భారత యూపీఐ చెల్లింపు వ్యవస్థకు జపాన్ పేటెంట్ మంజూరు చేసింది. దీనిని ఎంత వరకైనా విస్తరించడానికి అవకాశం ఉందని చెప్పడానికి ఇదే నిదర్శనం. సంప్రదాయం, సాంకేతికతల సంగమంగా మహాకుంభ్: ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద సామాజిక వేడుకల్లో మొదటిది అయిన మహాకుంభ్ సజావుగా, విజయవంతంగా నిర్వహించడం కోసం భారత్ తన డీపీఐ, ఏఐ ఆధారిత నిర్వహణా విధానాన్ని ఉపయోగించుకుంది. ప్రయాగ్‌రాజ్‌లోని రైల్వే స్టేషన్లలో జనసమూహానికి ఇబ్బందులు లేకుండా చేయడానికి ఏఐ -ఆధారిత సాధనాలు రైల్వే ప్రయాణీకుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాయి. కుంభ్ సహాయక్ చాట్‌బాట్‌లో ఏకీకృతం చేసిన భాషిణి, అందరికీ వాయిస్ -ఆధారంగా తప్పిపోయిన వారిని కనుగొనే అవకాశం లభించింది. రియల్ -టైమ్ అనువాదం అలాగే బహుభాషా సహాయాన్ని అందించింది. భారతీయ రైల్వేలు, ఉత్తరప్రదేశ్ పోలీసులు సహా వివిధ విభాగాలు పరస్పర సహకారంతో సమస్యలకు త్వరిత పరిష్కారం కోసం కమ్యూనికేషన్‌ను క్రమబద్ధీకరించారు. డీపీఐని ఉపయోగించడం ద్వారా, మహాకుంభ్ సాంకేతికత ఆధారిత నిర్వహణలో ప్రపంచస్థాయి ప్రమాణాలను నిర్దేశించింది, దీనిని మరింత సమ్మిళితంగా, సమర్థంగా, సురక్షితంగా చేసింది. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామికశక్తిని రూపొందించడం : డిజిటల్ విప్లవానికి భారత శ్రామికశక్తి ప్రధాన కేంద్రంగా ఉంది. దేశంలో వారానికో కొత్త గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటవుతూ, ప్రపంచ పరిశోధన, అభివృద్ధి, సాంకేతిక అభివృద్ధికి ప్రధాన గమ్యస్థానంగా భారత్ స్థితిని బలోపేతం చేస్తుంది. అయితే, ఈ వృద్ధిని కొనసాగించడానికి విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో నిరంతర పెట్టుబడుల అవసరం ఎంతైనా ఉంది. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 ప్రకారం, ఏఐ, 5జీ, సెమీకండక్టర్ రూపకల్పన వంటి అంశాలను చేర్చుతూ విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలను మెరుగుపరచడం ద్వారా ప్రభుత్వం ఈ సవాలును సమర్థంగా పరిష్కరిస్తోంది. పట్టభద్రులు ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న నైపుణ్యాలతో ఉద్యోగాలను ప్రారంభించేలా చేసి, విద్య, ఉపాధి మధ్య అంతరాన్ని ఇది తగ్గిస్తోంది. ఏఐ నియంత్రణ కోసం ఆచరణీయ విధానం : భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామికశక్తిని రూపొందిస్తున్న భారత్ తన ఏఐ నియంత్రణ విధానంతో బాధ్యతాయుతంగా విస్తరించే ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోంది. ఆవిష్కరణలను అణచివేసే 'హెవీ-హ్యాండెడ్' నియంత్రణ విధానం లేదా కొంతమంది చేతుల్లో అధికారాన్ని కేంద్రీకరించే 'మార్కెట్ -ఆధారిత పాలన' వలె కాకుండా, భారత్ ఆచరణాత్మకమైన, సాంకేతిక-చట్టపరమైన విధానాన్ని అనుసరిస్తోంది. ఏఐ సంబంధిత ఇబ్బందులను పరిష్కరించడానికి చట్టంపై మాత్రమే ఆధారపడకుండా, ప్రభుత్వం సాంకేతిక రక్షణ చర్యల్లోనూ పెట్టుబడులు పెడుతోంది. డీప్ ఫేక్స్, గోప్యతా సమస్యలు, సైబర్ భద్రతా ముప్పులను పరిష్కరించే సాధనాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు, ఐఐటీల్లో ఏఐ -ఆధారిత ప్రాజెక్టులకు నిధులు సమకూరుస్తోంది.

# వరణలు కోరితే చిక్కులే!

ఎస్సీ వర్గీకరణ అనేది ముప్పయ్యేండ్ల ఉద్యమమే కాదు, అంతకుముందు ఇరవై ఏళ్లుగా నానుతున్న సమస్య. ఇది ఎస్సీ కులాల్లోని అసమానతలను రాజ్యాంగబద్ధంగా సమానంగా పంచుకునేందుకు కృష్ణ మాదిగ, కృపాకర్ మాదిగ, బ్రహ్మయ్య మాదిగ, కనకారావు మాదిగ, ఇంకా కొద్దిమంది మాదిగ యువత కలిసి 1994లో 'మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి' (ఎంఆర్‌పిఎస్) ఒంగోలు ఈదుమూడి నుంచి ఉద్యమంగా మొదలైంది. 59 ఎస్సీ కులాల్లో రిజర్వేషన్లని మాలలు దాని అనుబంధ కులాలే తొంబై శాతం పొందుతున్నాయని, అవి మాదిగ అణగారిన ఎస్సీ కులాల అందరికీ సమానంగా పంపకం జరగాలని మాదిగలు గత ముప్పై ఏళ్లుగా పోరాడుతున్నారు. కానీ ఎస్సీ కులాల రిజర్వేషన్లను ఎక్కువగా అనుభవిస్తున్న ఆధిపత్య ఎస్సీలు "ఇది దళిత ఐక్యతకు దెబ్బ అని, రాజకీయ పార్టీలు మమ్మల్ని విడదీస్తున్నారని, రాజ్యాంగ విరుద్ధమని అంబేద్కర్ సిద్ధాంతానికి వ్యతిరేకమ"ని కోర్టులకు పోయి వర్గీకరణ కాకుండా చేశారు. ఈ పరిస్థితుల్లో 2024 ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ కులాలకు ఒక పెద్ద ఆశాదీపం. వర్గీకరణ రాజ్యాంగబద్ధమనీ, దేశమంతా సామాజిక, ఆర్థిక, విద్యా విషయాల్లో వ్యత్యాసం ఉందని, వర్గీకరణ రిజర్వేషన్ హక్కుల్లో భాగమనీ, ఆయా రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చనీ స్పష్టంగా తీర్పునిచ్చింది. సుప్రీంకోర్టు ఉత్తర్వు వచ్చిన వెంటనే దేశంలోనే అన్ని రాష్ట్రాల కన్నా ముందు తెలంగాణ సీఎం చేసిన అనుకూల ప్రకటన తెలంగాణ రాష్ట్ర మాదిగ, అనుబంధ కులాలు సామాజిక న్యాయ కాముకుల్లోనే కాక దేశవ్యాప్తంగా అనుకూల సందేశంగా వెళ్లింది. ఆ తర్వాత వర్గీకరణ




అమలు కోసం జరగాల్సిన ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ వేయడం, ఆ కమిటీ కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీ 1952 చట్టం ప్రకారం ఏకసభ్య కమిటీగా సీనియర్ జడ్జి షమీమ్ అక్తర్‌ని నియమించడం హర్షణీయం. ఈ ఏడాది ఫిబ్రవరి 2న కమిషన్ విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజికంగా అత్యంత వెనుకబడిన ఎస్సీ కులాలని మొదటి గ్రూపుగా, మొదటి గ్రూప్ కంటే కొంత మెరుగైన కులాల్ని రెండవ గ్రూపుగా, విద్య%-%ఉద్యోగ%-%ఆర్థిక రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందిన కులాల్ని మూడవ గ్రూపులో చేర్చి నివేదిక సమర్పించింది. ఈ నివేదికను అసెంబ్లీ ఫిబ్రవరి 4న ఆమోదించి, ఆ తీర్మానాన్ని ఆర్టికల్ 338 ప్రకారం నేషనల్ ఎస్సీ కమిషన్‌కి పంపి, లీగల్ ప్రాబ్లమ్స్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ఎందుకంటే 1997లో అసెంబ్లీలో చేసిన ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని నేషనల్ ఎస్సీ కమిషన్‌కి పంపించలేదనే కారణం చూపించి, ఇది రాజ్యాంగ విరుద్ధమని వర్గీకరణ వ్యతిరేకులు హైకోర్టులో పిటిషన్ వేసి కొట్టేయించారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ని, ఎస్సీ వర్గీకరణ నివేదికని అసెంబ్లీ ఆమోదించిన సమయాలను మాదిగ, దాని అనుబంధ కులాలు వేడుకలు చేసుకోవాల్సిన గొప్ప సందర్భం ఇది. కానీ 30 ఏళ్ల నుంచి వర్గీకరణ ఉద్యమంగా ఉంటూ పంపక న్యాయాన్ని అన్ని రాజకీయ పార్టీలను ఆలోచింపజేసిన దండోరా నాయకుడు 'మాల అనుబంధ కులాలకు ఒక పర్సెంట్, మాలలకు నాలుగు పర్సెంట్ చేయాలనడం, మూడు గ్రూపులు కాకుండా నాలుగు గ్రూపులు చేయాలని డిమాండ్ చేయడం ఎవరి ప్రయోజనాల కోసం? ఇంకా ఎస్సీ కులాల్లో ఎవరికీ అసంతృప్తి, ఆవేదన ఉండకుండా అందరికీ న్యాయం జరగాలనే వాదన మాదిగ, సహ కులాల సమాజాలు ఎలా అర్థం చేసుకోవాలి? ఎస్సీల్లో రిజర్వేషన్ పంపకాలు సమానంగా లేవనీ మాల, మాల అనుబంధ కులాలు ఎస్సీ రిజర్వేషన్లను తొంబై శాతం పొందుతున్నారని, రిజర్వేషన్లను పొందని, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో వెనకబడిన ఎస్సీ మాదిగ, మాదిగ సహ కులాలకు రాజ్యాంగబద్ధంగా పంపిణీ న్యాయం జరగాలని కదా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమం వచ్చింది.

జాతీయ దిన పత్రిక తరంగాలు RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# గంజాయి అక్రమ రవాణ ను అడ్డుకున్న మహబూబాబాద్ రూరల్ పోలీసులు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 06 (తరంగాలు)**

గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు నిందితుని నుండి 5,05,100/- రూపాయల విలువ గల 10 కిలోల, 102 గ్రాముల గంజాయి మరియు ఒక సెల్ ఫోన్ స్వాధీనం. నిన్న మధ్యాహ్నం 03:30 గంటలకు పై అధికారుల ఆదేశాల మేరకు శనగపురం రోడ్డులోని బాలాజీ గార్డెన్ క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక మగ వ్యక్తి ఒక బ్యాగ్ తో ఉండి అనుమానాస్పదంగా పారిపోతుండగా అతనిని పట్టుకొని ఎందుకు పారిపోతున్నావని అడగగా అతను భయపడుతూ సరియైన సమాధానం చెప్పకపోవడంతో వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో అతనిని విచారించగా తన పేరు 1) బరున బరడ్ తండ్రి పేరు సంతోష్ బరడ్, వయసు: 25 సంవత్సరాలు, కులం బరడ్, వృత్తి: కూలి, నివాసము: బడఖరిడ, బానే మండలం, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం అని తెలిపి అతను సూరత్ లో కూలి పనులు చేయగా వచ్చే డబ్బులు సరిపోక పోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఒడిస్సా నుండి గోపాల్ అనే వ్యక్తి వద్ద నుండి తక్కువ ధరకు 10.102 కేజీ ల గంజాయిని కొని దానిని సూరత్ లో అధిక ధరకు అమ్ముటకు విజయవాడ మీదుగా వెళుతుండగా మహబూబాబాద్ వద్ద ట్రైన్ లో పోలీసులు తనిఖీ చేయుచున్నారని భయపడి మహబూబాబాద్ లో ట్రైన్ దిగి తొర్రూర్ మీదుగా వరంగల్ వెళ్ళుటకు గుర్తు



తెలియని ఆటో ఎక్కగా బాలాజీ గార్డెన్ క్రాస్ రోడ్ వద్ద పోలీసులు తనకి చేయుచున్నారని ఆటో దిగి పారిపోయే ప్రయత్నం చేయగా అతని వద్ద నుండి రూరల్ ఎస్సై వి.దీపిక, మరియు తమ సిబ్బంది వి.అశోక్, జి. రవి, వి.ఉమ, బి.బాలరాజ్, ఎన్. లింగారావు, జి.సంతోష్ కుమార్ మరియు జి. కిషన్ అను వారుపై నిందితుడిని రూరల్ పిఎస్ కు తీసుకుని రాగా ఏఎస్ఐ జాకీర్ నిందితునిపై కేసు నమోదు చేయనైనది. పై నిందితుని వద్దనుండి 10 కేజీల 102 గ్రాముల గంజాయి మరియు ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పరచుకోనైనది. రూరల్ సీఐ పి.సర్వయ్య నిందితుడిని రిమాండ్ కు పంపనైనది. చాకచక్యంగా వ్యవహరించి గంజాయిని పట్టుకున్న రూరల్ సీఐ పి. సర్వయ్య , రూరల్ ఎస్ఐ లు దీపిక మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించినారు.

# మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు సీట్లు కలవు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 06 (తరంగాలు)**

2025-2026 విద్యా సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లా స్పోర్ట్స్ స్కూల్ నందు గిరిజన సంక్షేమ శాఖ వారు నిర్వహిస్తున్నటువంటి జిల్లా సెలక్షన్స్ కోసం మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ నందు గిరిజన బాలురలకు 5వ తరగతిలో మొత్తం 40 సీట్లు కలవని, 6వ తరగతిలో 6 సీట్లు కలవని, 7వ తరగతిలో ఎనిమిది సీట్లు కలవని, 8వ తరగతిలో 6 సీట్లు కలవని,9వ తరగతిలో ఐదు సీట్లు కలవని, పదవ తరగతిలో 16 సీట్లు కలవని ఇట్టి సీట్ల నిమిత్తము తేదీ:17/03/2025 నుండి 23/03/2025 వరకు బ్యాటరీ టెస్టులు నిర్వహించబడునని ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు దేశీరాం నిన్న ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ పాకాల మరియు పి. ఎమ్. ఆర్. సి.మహబూబాబాద్ నందు ఇవ్వగలరని, దరఖాస్తులు ఇచ్చుటకు చివరి తేదీ:15/03/2025. ఎంపిక స్థలము: ఆదర్శ క్రీడా పాఠశాల పాకాల కొత్తగూడా నందు నిర్వహించబడునని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.గిరిజన బాలురై ఉండి, ఐదవ తరగతి అడ్మిషన్ కొరకు వయసు 9 నుండి 11 సంవత్సరాలు ఉండవలెనని, నాలుగవ తరగతి చదువుతూ ఉండాలన్నారు. అదేవిధంగా వాటర్ స్పోర్ట్స్ స్కూల్ బోయినపల్లి హైదరాబాద్ నందు 5వ తరగతి కోసం బాలికలకు 20 సీట్లు, మరియు బాలురకు 20 సీట్లు కలవని, బోయినపల్లి హైదరాబాద్ లో తేదీ:19/03/2025 రోజున సెలక్షన్స్ నిర్వహించబడతాయన్నరు .ఉమ్మడి జిల్లా గిరిజన బాలుర సెలక్షన్స్ తేదీ: 26/03/2025 నుండి 28/03/2025 మోడల్ స్పోర్ట్ స్కూల్ పాకాల కొత్తగూడ నందు నిర్వహించబడునని అన్నారు.ఇతర ఏవైనా సందేహాలుసమాచారం కొరకు 9492440710 9492440711 8520034964 9866644112 ఫోన్ నెంబర్ లలో సంప్రదించగలరని అన్నారు.

# ఖమ్మం కలెక్టరేట్ లో దివ్యాంగులకు ఉచిత మధ్యాహ్న భోజనం

**-మధ్యాహ్న భోజనం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 6(తరంగాలు) ఖమ్మం :**

ఖమ్మం కలెక్టర్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ఖమ్మం సమీకృత కలెక్టర్ కార్యాలయానికి జిల్లా నలుమూలల నుంచి ప్రతి రోజూ ఎంతో మంది దివ్యాంగులు వస్తుంటారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం తోపాటు మిగిలిన రోజులలో కూడా కలెక్టర్ కార్యాలయానికి వివిధ సమస్యలు, పలు పనుల నిమిత్తం జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు వచ్చి పోతుంటారు.కలెక్టరేట్ కు పనుల కోసం వచ్చిన దివ్యాంగులు ఆకలితో వెనుదిరిగి వెళ్లకూడదు అనే భావనతో వారికి కలెక్టరేట్ క్యాంటీన్ లో ఉచితంగా మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కల్పించారు.ఇప్పటికే జిల్లాలో ప్రజా సమస్యలపై తన దైన శైలిలో ముందుకు వెళుతున్న కలెక్టర్, పరిపాలనలో కూడా తన మార్క్ చూపెడుతున్నారు.ఈ ఉచిత మధ్యాహ్న భోజన పథకం



బుధవారం ప్రారంభించారు,.పూర్తి మెనూతో భోజనం..కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు అందించే భోజనంలో పూర్తి మెనూ అమలు పరచాలని కలెక్టర్ ఆదేశించారు. ఉచిత భోజనం అనగానే అన్నం ,కూరతో సరిపెట్టకుండా వారి కడుపు నిండేలా అన్నం,ఆకు కూర పప్పు, ఏవేనీ రెండు కూరలు,రోటి పచ్చడి, సాంబారు లేదా రసం,పెరుగుతో దివ్యాంగులకు భోజనాన్ని అందించాలని చెప్పారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వివిధ శాఖల కార్యాలయాలకు కూపన్ లను ఇస్తారు.వివిధ కార్యాలయాలకు వచ్చే 40% వైకల్యం కలిగిన దివ్యాంగులకు కూపన్ లు ఇస్తారు,ఏరోజు కారోజు ఇచ్చిన కూపన్ ల సంఖ్యను రిజిస్టర్ లో నమోదు చేసి



భోజనానికి రూ.80 చొప్పున నెలకు ఒకసారి క్యాంటీన్ నిర్వాహకులకు అందజేస్తారు.దివ్యాంగులకు కలెక్టరేట్ లో ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్లు అందరికీ తెలిసేలా కలెక్టర్ కార్యాలయ ప్రవేశ మార్గాలలో బోర్డులను ఏర్పాటు చేయనున్నారు.కూపన్ ఇలా ఇస్తారుదివ్యాంగులకు ఉచిత భోజనం కూపన్ ఇవ్వాలంటే"సదరంసర్టిఫికెట్ నంబర్ ఆధారంగా ఇవ్వనున్నారు.ఈ కూపన్ తో కలెక్టర్ కార్యాలయంలో ఉన్న క్యాంటీన్ లో ఉచిత భోజనం చేయవచ్చు.ఒక్కో భోజనానికి రూ.80 క్యాంటీన్ నిర్వాహకులకు చెల్లిస్తాం.దివ్యాంగుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

# వేసవికాలంలో మంచినీటి కొరత లేకుండా చూడాలి

మహబూబాబాద్ అథ్లెటిక్ (మా) అసోసియేషన్ తరపున జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ లు తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, తీన్మార్ మల్లన్న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు), మహబూబాబాద్ మున్సిపల్ మున్సిపల్ కమీషనర్ రవీందర్ యాదవ్, మున్సిపల్ అధికారులు అందరికీ విజ్ఞప్తి.

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 06 (తరంగాలు)**

తెలంగాణ రాష్ట్రంలో ఈ వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ ఐఎండి హెచ్చరికలు చేసిన నేపథ్యంలో వేసవిలో మంచి నీటి సరఫరాకు అడ్డంకులు లేకుండా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని మోటార్లకు మరమత్తులు



ఉంటే చేయించడంతో పాటు మిషన్ భగీరథ వాటర్, మున్నేరువాగు నుండి వచ్చే మంచినీటి సరఫరా విషయంలో జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు ఎప్పటికి నీరు అందుబాటులో ఉండేలా చూడాలని 36 వార్డులలో ఉన్న నిరుపయోగంగా ఉన్న బోర్ లను రిపేర్ చేయించి నిరూపయోగంగా ఉన్న మంచినీటి బావులను పూడికలు మరమత్తులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని వేసవిలో దూర ప్రాంతాలలో చదువుకునే ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు కూడా పరీక్షలు అయిపోయి వేసవి సెలవుల నేపథ్యంలో తమ స్వంత గ్రామాలకు ఇంటికి వస్తారు కనుక ఇళ్ళలో నీటి అవసరాలు ఎక్కువగా ఉంటాయి. కనుక మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో నీటి సరఫరా ఇబ్బంది అయ్యే ప్రదేశాలు పరిశీలించి వాటర్ ట్యాంకర్ లతో నీటి సరఫరా చేయాలని జన సమూహం ఎక్కువగా ఉండే రైల్వే స్టేషన్, బస్టాండ్, హాస్పిటల్స్, కూరగాయల మార్కెట్, ఆటో స్టాండ్, వ్యవసాయ మార్కెట్, షాపింగ్ మాల్స్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద మంచినీటి సౌకర్యం కల్పించాలని మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలను ఎల్లప్పుడూ అప్రమత్తం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వడదెబ్బకి గురి కాకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులచే ప్రజలకు సూచనలు ఇప్పించాలని మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చెరువులు, కుంటలు, బావులు, వాగులు ఉన్న చోట వేసవిలో ఈతలు కొట్టేందుకు చిన్న పిల్లలు వెళ్ళకుండా హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని, మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## ప్రైవేటు దీటుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు



**కేసముద్రం, మార్చి 06, (తరంగాలు)**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో ఈరోజు నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం పరీక్షా కేంద్రాల వద్ద గతంలో ప్రైవేట్ కళాశాల ఉపాధ్యాయులు మాత్రమే వెళ్లేవారు ఇప్పుడు ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా వెళ్లి వారి కేటాయించిన గదులలో కూర్చోబెట్టి వస్తున్నారు పరీక్షా కేంద్రం వద్ద కూడా వారికి పరీక్ష ఎలా రాయాలి అరగంట పాటు రూల్స్ చెప్పడం బెస్ట్ ఆఫ్ లక్ చెప్పడం దానిలో భాగంగా కలవల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులను సెంటర్ వద్ద కు చేర్చి పరీక్షలు బాగా రాయండి ధైర్యం చెప్పి వచ్చేస్తున్నారు.

## కొనసాగుతున్న గోటి తలంబ్రాల కార్యక్రమం



**గణపురం మార్చి 06 తరంగాలు:**



ధర్మ రావు పేట ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల కార్యక్రమం 30 రోజులు దాటింది ఉమా మహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో మార్చి 4 మంగళవారం నాటికి 30 రోజులు పూర్తయి ఇంకా కొనసాగుతోంది సజావుగా ఈ కార్యక్రమం ఒక యజ్ఞంలా సాగుతుందని ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ధర్మారావుపేట తో పాటు బసవరాజు పల్లి 1000 క్వాటర్స్ ములుగు జిల్లాలోని కాశీంధేవ్ పేట గ్రామం నుండి 200 మంది భక్తులతో ఈ గోటి తలంబ్రాల కార్యక్రమం ముందుకు పోతుందని ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

## తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ ను సందర్శించిన ఏఎంవో ఆజాద్ చంద్రశేఖర్..

**కేసముద్రం, మార్చి 06, (తరంగాలు)**



కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ గురువారం సందర్శించా రు. ఈ సందర్భంగా ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ, తరగతి ప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణ తీరును పాఠశాల ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్యతో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ 10వ, తరగతి వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రీ ఫైనల్ పరీక్షలు దోహదపడ తాయని తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలలో వచ్చిన సందేహాలను ఆయా సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోని,వార్షిక పరీక్షలలో అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలేరు రెండో జోన్ ఆయకట్టు సాగర్ నీటి ని నిలిపివేసిన అధికారులు...



**పాలేరు ఆర్సీ 06మార్చి (తరంగాలు )**

కూసుమంచి సాగర్ రెండో జోన్ అయకట్టుకు నీటిపారుదల శాఖ అధికారులు సాగర్ జలాల విడుదల గురువారం నిలిపివేశారు. పాలేరు జలాశయం నీటి మట్టం 23 అడుగులకు గాను ప్రస్తుతం 16 అడుగులు మాత్రమే నిల్వ ఉంది. దీంతో నీటి మట్టాన్ని పెంచేందుకు రెండో జోన్ ఆయకట్టుకు నీటి విడుదలను ఒక్కరోజు నిలిపివేసినట్లు డిఈ మధు తెలిపారు. మొదటి జోన్ నుంచి 5800 క్యూసెక్కుల నీరు పాలేరు జలాశయానికి ఇన్ఫ్లోస్ గా వస్తుంది. శుక్రవారం సాయంత్రానికి నీటి మట్టం 18.5అడుగులకు చేరే అవకాశం ఉంది. పాలేరు పాత కాలువ ఆయకట్టుకు 200 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

## కోటగుళ్ళ గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ




**గణపురం మార్చి 6 తరంగాలు:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన వినయ్ హాస్పిటల్స్ నిర్వాహకులు చెలుమల్ల స్వరూప, సంపత్ దంపతులు వారి కుమారుడు వినయ్ 9వ సంవత్సర జ్ఞాపకార్థం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన సంపత్ స్వరూప దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## వివిధ వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షయ్య గౌడ్






**ఆర్సీ, మార్చి 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ గురువారం రోజున వివిధ ప్రాంతాల్లో వివిధ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించినారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కెరీర్ గైడన్స్ బుక్లెట్ ఆవిష్కరించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అందజేస్తం**






**ఆలేరు ఆర్సీ, మార్చి 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డా? ర్యాకల శ్రీనివాస్ సౌజన్యంతో ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం "స్టూడెంట్ మిత్ర (కెరియర్ గైడెన్స్ బుక్లెట్)" అనే ఒక పుస్తకాన్ని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి పూర్తిచేసిన వెంటనే చదివిన ఉన్నత చదువుల కొరకు, ప్రతి విషయాన్ని క్లుప్తంగా బుక్లెట్లో పొందుపరిచిందని తెలిపారు. రూపొందించబడిన కెరీర్ గైడన్స్ బుక్లెట్ దాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుకున్నారు. భువనగిరి మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వారందరికీ ఈ బుక్లెట్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్ రంగరాజన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి లావణ్య, ఆర్ ఎస్ కే ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నాడు ఒక మొక్క నాటుతే నేడు అది వృక్షమై మనకు ప్రాణవాయువు ను ఇస్తుంది



-మొక్కల సంరక్షకుడు. దైద వెంకన్న.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 06 (తరంగాలు)** ఖమ్మం జిల్లా కేంద్రం మంగళవారం రాత్రి వాసవి గార్డెన్ (ఏసి కళ్యాణ మండపము) డాబాల బజార్ లో పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత కడవెండి వేణుగోపాల్. అరుణ కుమారి ల కుమారుడు శ్రీ చక్రధర్. హాసిక వివాహ రీసెప్షన్ కార్యక్రమంలో నూతన దంపతులను ఆశీర్వదించి మొక్కను అందించిన హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న. ఈ కార్యక్రమనికి వచ్చిన పద్మశ్రీ వన జీవి రామయ్యా దంపతులకు స్వాగతం పలుకుతూ వారికి మొక్కలు అందించిన పర్యావరణ ప్రేమికులు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వెంకన్న మాట్లాడుతూ. ఈ పెళ్ళి వేడుకల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రకృతి ప్రేమికులు అందరు పాల్గొన్నారు. మా అందరి కోరిక ఒక్కటే రాబోయే భావితరాల కోసం మొక్కలు నాటుతున్నము. అలాగే ఈ పెళ్లికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కడియం నుంచి తెప్పించిన పూల. పండ్ల మొక్కలు ఒకటి నుంచి మూడు మొక్కలు జ్యూట్ బ్యాగులో పెట్టి వెయ్యి మొక్కలు అందించారు. వేణుగోపాల్ ప్లాస్టిక్ వదొద్దని కోన్ని సంవత్సరాలుగా తన వంతు కృషి చేస్తున్నారని దీనిలో భాగంగానే ఈ జ్యూట్ బ్యాగులు ఇచ్చినట్లు అన్నారు. ఈ పెళ్ళిలో వెయ్యి మొక్కలతో స్వాగతం పలికాయి. అలాగే పర్యావరణన్ని రక్షించాలని నేస్ అవర్ కల్పించేందుకు ఒక స్టేజి సాపరేటుగా వేసి. వరి తోరణాలతో. మొక్కజొన్న కాంక్కులతో చేసిన డెకరేషన్ కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడు చిర్ర యాకాంతం గౌడ్





**-గుదే వీరన్న గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు.**

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరుపాటి వెంకట్ రెడ్డి.**

**-ఘనంగా యువ నేత యాకాంతం గౌడ్ జన్మదిన వేడుకలు.**

**-పురిటిగడ్డ రుణం తీర్చుకుంటా–చిర్ర యాకాంతం గౌడ్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 06 (తరంగాలు)** నిజమైన ప్రజా సేవకుడు చిర్ర యాకాంతం గౌడ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ యువజన విభాగం డివిజన్ అధ్యక్షులు,ప్రముఖ విద్యాసంస్థల అధినేత, న్యూ జనరేషన్ ఆఫ్ డీకేపల్లి వ్యవస్థాపకులు చిర్ర యాకాంతం గౌడ్ 45 వ పుట్టినరోజు వేడుకలు యువజన నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యాసంస్థను నెలకొల్పి ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకెళ్లిన గొప్ప విద్యావేత్త అని,పురిటి గడ్డ రుణం తీసుకునేందుకు స్వచ్ఛంద సంస్థ నెలకొల్పి నిజమైన ప్రజా సేవకుడుగా ప్రజల గుండెల్లో నిలిచిన చిర్ర యాకాంతం గౌడ్ సేవలు మరువలేనివన్నారు. బర్డే శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ .పుట్టినరోజు వేడుకల సందర్భంగా మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు. విద్యాసంస్థల తో ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందించడమే కాకుండా, తన సేవా కార్యక్రమాల ద్వారా మానుకోట ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని యాకాంతం గౌడ్ సేవలను కొనియాడారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పార్టీలకతీతంగా పాల్గొని సంబరాలు జరిపారు.

## కోనాపురం శివారులో 40 మంది కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తా ఒకరు మృతి ఇద్దరు పరిస్థితి విషమం






**చెన్నారావుపేట మార్చి 6 (తరంగాలు)** నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం కోనాపురం శివారు ప్రమాదవశాత్తు 40 మంది కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తా ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం పలువురికి గాయాలు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జీడిగడ్డతండా నుండి నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి మిర్చి ఏరడానికి వెళుతుండగా జరిగిన ప్రమాదంలో గాయపడ్డ వారిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన, విషయాన్నీ తెలుసుకున్న చేన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘటన స్థలానికి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి, ఘటన విషయాన్ని ఫోన్ ద్వారా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి వివరించగా హైదరాబాద్ లో ఉన్న శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి నర్సంపేట హాస్పటల్ సూపర్డెంట్ తోపాటు, వరంగల్ ఎంజీఎం సూపర్డెంట్ తో ఫోన్లో మాట్లాడం జరిగిందని అన్నారు, ఈ సందర్భంగా భూక్యా గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఘటనలో మృతి చెందిన



భూక్యసుఖ్యకుటుంబానికి గౌరవ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు, అదే విదంగా వరంగల్ ఎంజీఎం హాస్పటల్ లో తీవ్ర గాయలతో చికిత్స పొందుతున్న కూలీల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో చెన్నారావుపేట మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా గోపాల్ నాయక , ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి , చెన్నారావుపేట మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# కొత్త గ్రామపంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లు ను నియమించాలి..

**-గొడిశాల వెంకన్న వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి.**



**కేసముద్రం,మార్చి06, (తరంగాలు)** కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో గారికి పలు డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ కేసముద్రం మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు నిర్వహించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు లేనందువల్ల గ్రామాలలోని నిరుపేద కుటుంబాలు గ్రామీణ ఉపాధి హామీ పనులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నూతన గ్రామపంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లును నియమించాలని,ఉపాధి హామీ పనులు 200 రోజులు పని కల్పించి రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, మున్సిపల్ పరిధిలోని గ్రామాల్లో కూడా ఉపాధి హామీ పనులు చేపట్టాలని పని ప్రదేశంలో కార్మికులకు ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన సౌకర్యాలు కల్పించాలని, జాబ్ కార్డు లేని కార్మికులకు జాబ్ కార్డులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు అకాల మరణంతో చనిపోయిన గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో చాగంటి కిషన్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సమాజం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 06 (తరంగాలు)** మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ముస్లిం ప్రజల పట్ల విపరీతమైన ప్రేమ ఉన్నట్టు ప్రకటిస్తూ ముస్లిం సమాజం కొరకు అనేక వాగ్దానాలు చేయడమే కాకుండా మేనిఫెస్టోలో అనేక విషయాలను ప్రకటించింది.కానీ ఆచరణలో సంవత్సరం నర కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన తర్వాత ముస్లిం సమాజంలో ఆలోచించకపోగా ఇచ్చిన వాగ్దానం తుంగలో తొక్కింది ఇందులో ముఖ్యంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి 14,000 మంది ఇమామ్ మౌజన్లకు నెలకు పదివేల రూపాయల జీవన భృతి కల్పిస్తామని మేనిఫెస్టోలో చెప్పి 5000 కూడా ఇవ్వడం లేదు. నాలుగు నెలల కాలంగా అది కూడా ఇచ్చిన పాపాన పోలేదు. ముస్లిం సమాజం జరుపుకునే అతిపెద్ద పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభమై న సమయంలో కూడా ఇమామ్ మౌజన్ల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రభుత్వానికి తగదు.గతంలో ఉమ్మడి జిల్లాలకు రంజాన్ మాసం సందర్భంగా దావత్ ఏ ఇఫ్తార్ నిమిత్తం 30 లక్షల రూపాయల నిధులు వచ్చేది. కానీ గత సంవత్సరం నిధులకు గండి కొట్టి ఈ సంవత్సరం కూడా నిధులు మంజూరు చేయకుండా ముస్లిం సమాజం పట్ల సవతి తల్లి ప్రేమను ఈ ప్రభుత్వం నిరూపించుకుంది.

అంతేకాకుండా పేద ముస్లిం కుటుంబాలకు పండగ సందర్భంగా ఇచ్చే తోఫా లను కూడా అందించలేనంత అసమర్ధ స్థితిలో ప్రభుత్వము ఉంది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇమామ్ మౌజన్లకు 10000 రూపాయలు, పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలు, దావత్ ఏ ఇఫ్తార్ కు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడుతున్న కరెంటు కోతల్ని నిలిపివేయాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నాం.

# జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయం

**-భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జర్నలిస్టుల అటాక్స్ కమిటీ పునరుద్ధరించాలని వినతిపత్రం**



**భూపాలపల్లి ప్రతినిధి/తరంగాలు** జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం అని,టీ.ఎస్.జె.యూ జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాలను అందజేశారు.రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయు జిల్లా కమిటీ సభ్యులు కలసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...జర్నలిస్టులకు టీ.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమని అన్నారు.విధి నిర్వహణలో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా వార్తా సేకరణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.అలాంటి సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.టీఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ కల్పించే సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు.హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పని చేసే విధంగా చొరవ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు,గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు,కడపాక రవి,కోశాధికారి సంగెమ్ శేఖర్,ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమౌళి,బొల్లపెల్లి జగన్,ఈసి సభ్యుడు కె.దేవేందర్ మీడియా ఇంచార్జి కార్నూరి సతీష్.. తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 8 న జరిగే ప్రపంచ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయండి..

**-మహిళల హక్కుల కోసం మహిళలు సంఘటితం కావాలి**

**-మాదం పద్మజాదేవి,బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**




**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ మహిళా సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి అధ్యక్షతన ప్రెస్ మీట్ జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం పద్మజాదేవి మాట్లాడుతూ...ఈ నేల 8వ,తేది రోజున ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు హన్మకొండ,వడ్డేపల్లి రోడ్,కనకదుర్గ కాలనీ వైష్ణవి బ్యాంకట్ హాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన ఉత్తమ మహిళలను మేమంటో,శాలువతో ఘనంగా సత్కరించునట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,వరంగల్ గ్రేటర్ మేయర్ గుండు సుధారాణి,విశిష్ట అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ,బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణి మంజరి,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హాజరుకానున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల నుండి బీసీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మలా శోభరాణి,జిల్లా బీసీ మహిళా నాయకురాలు బూర్గుల ప్రమదదేవి పర్స హైమ,సూర స్రవంతి,నాయిని సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ,మార్చి 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జక్కా రాములు యాదవ్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి , మాజీ సర్పంచ్లు రామ్ రెడ్డి , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అఖండ భూమి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, మార్చి 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం రోజున అఖండ భూమి పత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. ఈ కార్యక్రమంలో అఖండ భూమి పత్రిక యాదాద్రి జిల్లా స్టాపర్ కొంతం సిద్ధార్థ గౌడ్, గుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి




**ఆలేరు ఆర్సీ, మార్చి 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్వీఆర్ నేటి సామాన్యుడు న్యూస్ రిపోర్టర్ డాక్టర్ గుర్రం మల్లేశం చెల్లెలు గురువారం రోజున అకాల మరణం చెందింది. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి ఆయన వంతు సహాయంగా 10,000/-ల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**-ప్రతి జర్నలిస్ట్ కి టీజేయూ అండగా ఉంటుంది**

**-తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ షానూర్**



**ఆలేరు ఆర్సీ, మార్చి 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి జర్నలిస్ట్ కి టీజేయూ అండగా ఉంటుందని, జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టీజేయూ అని అన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి పట్టాలు అందజేయాలనీ, ఇందిరమ్మ గృహ పథకంలో ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకి ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులకు ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని,50 సం దాటిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు 15 వేల రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయూ తుర్కపల్లి మండల అధ్యక్షులు షేక్ బురాన్,ఉపాధ్యక్షులు నరసింహులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫసి పాల్గొన్నారు.

## అపార్టుమెంట్ నిర్మించి ఇస్తామని బాధితులను మోసం చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి

### కేసు నమోదు చేసిన ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ




**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 6(తరంగాలు) ఖమ్మం :** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల ప్రాంతంలో నాలుగు ఎకరాల భూమిలో హ్యాపీ హెుమ్ అపార్టుమెంట్ పేరుతో అభివృద్ధి చేసి 24 నెలలో నిర్మించి ఇస్తామని అగ్రిమెంట్ చేసి బాధితులను నమ్మించి ప్లాట్లకు డబ్బులు తీసుకొని మోసం చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకట నారయణ (ఖమ్మం) పై కేసు నమోదు చేసినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.2021 లో సర్వె నెంబర్ 546 వెలుగుమట్ల ప్రాంతంలో హ్యాపీ హెుమ్ అపార్టుమెంట్ అభివృద్ధి పేరుతో డబ్బులు తీసుకొని మోసం చేశారని ఖమ్మం రూరల్ మండలం ఏదులపూరానికి చెందిన మారుపాక వెంకట చారి ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ జరిపి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## మార్చి 09న ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరుగు పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలి



**ఆలేరు ఆర్సీ, మార్చి 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో గురువారం రోజున మార్చి 9న హైదరాబాదు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జరుగు పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలంటూ ప్రచారంలో భాగంగా టంగుటూరు గ్రామంలోపద్మశాలి భవనం ప్రాంగణంలో గోడ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ చింత కింది మల్లేశం, ఆలేరు పట్టణ పద్మశాలి ప్రధాన కార్యదర్శి చిక్క శ్రావణ్, ఆలేరు మండల పద్మశాలి అధ్యక్షులు సామల సత్య నారాయణ, ఆలేరు పట్టణ పద్మశాలి నాయకులు బడుగు జాంగిర్ ,ఆలేరు పట్టణ కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్,మరియు టంగుటూరు గ్రామ పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ,మార్చి 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఓప్రవేట్ ఫంక్షన్ హాల్ లో నవతెలంగాణ విలేఖరి కుమారస్వామి కూతురు వివాహ మహెూత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందరెడ్డి. అనంతరం నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.వారితోపాటు కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యదాద్రి నరసింహునికి స్వర్ణగిరీశుని బహుమానం



**ఆలేరు ఆర్సీ, మార్చి 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానేపల్లి రామారావు, మానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపికృష్ణ దంపతులు పట్టువస్త్రాలు శ్రీ యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి సమర్పించారు. శ్రీవేంకటేశ్వర స్వామి వారు తన వివాహ సమయంలో లక్ష్మి నరసింహ స్వామి వారిని ఆరాధించి నివేదనలు చేసినట్లు వేంకటచల మహాత్మ్యంలో తెలుపుచున్నది.

# అలుపెరుగని బాటసారి

### -తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు (1974-2025)





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 06 (తరంగాలు)**

25 సంవత్సరాలుగా, ప్రజాక్షేత్రంలో, సామాజిక రంగాలలో, గౌరవ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ప్రతిపక్ష, స్వపక్ష పీఏగా, 1500 కి.మీ వారి వెంట పాదయాత్రలో నడిచి, ప్రజా సమస్యల పరిష్కార మార్గంలో, పయనించి వారికి చేదోడు వాదోడుగా ప్రజల మనలను పొంది, ఇటీవల గుండెపోటు తో కన్ను మూయడం అత్యంత విషాదకరం. తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు 1974లో ఖమ్మంలో కీర్తిశేషులు తక్కెళ్ళపల్లి రామస్వామి ప్రమీల ల రెండవ సంతానంగా జన్మించి, ప్రస్తుత పినపాక మండలం, ఏడుల్ల బయ్యారంలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించి, తదుపరి ఉన్నత చదువులు ఖమ్మంలో పూర్తి చేశారు. అనంతరం ఐసిడిఎస్ లో జూనియర్ అసిస్టెంట్ ,సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగం చేస్తూనే తనతో పాటు పనిచేసే ఉద్యోగస్తులు బాగుకోసం టీఎన్జీవో అప్పటి అవిభక్త ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ గా సేవలందిస్తూ, తెలంగాణ ఉద్యమంలోనూ అత్యంత చురుకైన పాత్రను పోషించారు. ఆ క్రమంలోనే, అప్పటి ప్రతిపక్ష నాయకుడు ఇప్పటి డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క దృష్టిలో తను పడటం, అప్పటినుండి, శ్రీనివాసరావు, వారి ప్రతి అడుగుజాడల్లో క్రియాశీలక పాత్రను పోషిస్తూనే అందరి మన్ననలను పొందాడు. డిప్యూటీ సీఎం వారు చనిపోయిన రోజు వారి కార్యక్రమాలన్నీ రద్దు చేసుకొని శ్రీనివాస రావు అంత్యక్రియలకు వచ్చి కంటతడి పెట్టాడు అంటేనే వారి ఔన్నత్యాన్ని అర్థం చేసుకోవచ్చు.అంతేకాకుండా వారు జన్మించిన నాయి బ్రాహ్మణ కుటుంబాలలోని ఉద్యోగస్తులందరినీ ఖమ్మం జిల్లాలో సేకరించి వారి ద్వారా, చదువులలో మంచి ప్రగతిని సాధిస్తూ ఆర్థికంగా వెనుక బాటులో ఉన్న అనేక మంది విద్యార్థులకు, తమ సహకారాన్ని అందించటం, ఆర్థికంగా వెనుకబడిన హాస్పిటల్స్ లో బిల్స్ కట్టలేనటువంటి వారికి సీఎం సహాయ నిధి నుంచి ఇప్పించిన సందర్భాలు అనేకం.తను పీఏగా నిత్యం బిజీగా ఉన్నప్పటికీ, తనకు వచ్చే ప్రతి కాల్ నీ రిసీవ్ చేసుకుని , వాటి పరిష్కార మార్గంలో ముందుండేవారని , నిగర్వి ,శాంతమూర్తి, చిరునవ్వు చెదిరిపోకుండా ఉండేవారని వారి అంత్యక్రియలకు హాజరైన అనేకమంది అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు చర్చించుకుంటుంటే, వారి కుటుంబ సభ్యులు, బంధువుల ఆర్థానాదాలు గుండెలు పగిలేలా ఉన్నాయి.శ్రీనివాసరావు భౌతికంగా లేకపోయినా, వారి నిర్వహణలో, వారి సహెూ ద్యోగులకు, తను పుట్టిన జాతికి, ప్రజలందరూ ఆత్మగౌరవంతో బ్రతకాలని తను అందించిన సేవలు మరువలేనివి. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగటమే వారికి నిజమైన నివాళి.

# సార్ .. మాకు న్యాయం చేయండి..

**-30 ఏళ్ల క్రితం ఇండ్ల స్థలాలను కొనుగోలు చేశాం.**
**-ఆ భూమిని లాక్కునేందుకు ఓ పార్టీ నాయకుడు ప్రయత్నం చేస్తున్నాడు**
**-సాక్షి సంతకాలు చేసిన అతనే, భూమిని లాక్కునేందుకు బెదిరింపులకు పాల్పడుతున్నాడు.**
**-విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన భూ బాధితులు**





**పాలేరు ఆర్సీ 06మార్చి (తరంగాలు)** పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో 30ఏళ్ల క్రితం ఇళ్ల స్థలాలు కొనుగోలు చేశారు, అట్టి భూమిని ఓ పార్టీకి చెందిన నాయకుడు అది మా భూమి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని , బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బాగా డబ్బులు ఉన్న ఆయన నిరుపేదలమైన మమ్మల్ని కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ మమ్మల్ని మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలను బెదిరింపులకు పాల్పడుతున్నాడని, మానసికంగా ఇబ్బందులు గురి చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూమి విషయంలో మాకు న్యాయం చేయాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరుతున్నామని విజ్ఞప్తి చేశారు. గురువారం నాయకన్ గూడెం గ్రామంలోని తమ నివాస స్థలం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. నాయకన్ గూడెం గ్రామంలోని సర్వేనెంబర్ 253లో సుమారు 13గుంటల ఖాళీ ఇళ్ల స్థలాన్ని 1992వ సంవత్సరంలో గుట్టె పకీరయ్య మాకు 30 ఏళ్ల క్రితం విక్రయించడం జరిగిందన్నారు. గుట్టె పకీరయ్య దగ్గర నుంచి చిలకబత్తిని విజయకు ఒక కుంట, చిలకబత్తిని రాములు కు రెండు కుంటలు, వీరమల్ల లక్ష్మయ్యకు రెండు కుంటలు, ఎండ్లపల్లి పెద్ద వెంకయ్యకు రెండు కుంటలు, అంబటి శ్రీనుకు రెండు కుంటలు, వీరమల్ల శ్రీనివాసుకు రెండు కుంటలు, కొండ వెంకటేష్ కు రెండు కుంటలు మొత్తం ఏడు మందికి ఆ ఖాళీ స్థలాన్ని విక్రయించడం జరిగిందన్నారు. సుమారు 30 ఏళ్ల క్రితం ఈ భూమిని మేము కొనుగోలు చేశామని, ఈ భూమి కొనుగోలు సమయంలో అన్ని రకాల స్టాంపు కాగితాలు రాసుకోవడం జరిగింది అన్నారు. ఆ భూమికి అడ్డుపడుతున్న నాయకుడు నాడు మేము కొనుగోలు చేసినప్పుడు సాక్షి సంతకం కూడా చేశాడని,ఆ సమయంలో మేము కొన్ని ప్లాట్లకు రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవడం జరిగిందన్నారు. ఇన్ని ఏళ్ళపాటు మాట్లాడని ఓ పార్టీ నాయకుడు నాయకన్ గూడెం లో జాతీయ రహదారి మంజూరైన తర్వాత భూములకు రేట్లు పెరిగాయని గత రెండేళ్ల క్రితం ఈ భూమిపైకి వచ్చి చదును చేసే ప్రయత్నం చేశాడని తెలిపారు. ఆ సమయంలో మేము అందరం వ్యతిరేకించడం జరిగిందన్నారు. మా భూమిని గత కొద్ది సంవత్సరాల క్రితం ఎవరికి తెలియకుండా తన కూతురి పేరిట రిజిస్ట్రేషన్ చేసి, ఆ రిజిస్ట్రేషన్ కాపీలు ఆధారంగా ఇది మా భూమి అంటూ కూసుమంచి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని, అప్పుడు పోలీసులు మమ్మల్ని పిలిస్తే మేము మా దగ్గర ఉన్న కాగితాలను చూపించి విషయం తెలియజేశామన్నారు. అప్పుడు పోలీసులు మాకు సపోర్ట్ చేశారని తెలిపారు. కూసుమంచి పోలీస్ స్టేషన్కు కొత్త ఎస్ఐ వచ్చినప్పుడు ఆ వ్యక్తి పోలీస్ స్టేషన్ కి వెళ్లి మాపై ఫిర్యాదు చేయడం అలవాటైపోయిందని, కొత్తగా వచ్చిన ఎస్ఐలు మమ్మల్ని పిలిపించి వివరాలను అడగటం జరిగేదని, అప్పుడు మేము మా దగ్గర ఉన్న ఆధారాలను చూపించే వాళ్ళమని, ప్రతిసారి కూడా పోలీసులు మాకు మద్దతు చెప్పడం జరిగిందన్నారు. పెద్ద మనుషులు కూడా మా వద్ద ఉన్న ఆధారాలను చూసి మాకు న్యాయం చేశారని తెలిపారు. అయితే ఆ పార్టీ నాయకుడు ఇక్కడ ఎవరు సహకరించడం లేదని కోర్టు లో పిటిషన్ వేశారని, కోర్టులో మేము ఎక్కడ గెలుస్తామేమో అని భయంతో, మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. టిఆర్ఎస్ గవర్నమెంట్ లో మాపై ఇబ్బందులు సృష్టించిన ఆ వ్యక్తి మళ్ళీ కాంగ్రెస్ గవర్నమెంట్ రాగానే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వద్దకు, కలెక్టరేట్, గాంధీభవన్ కు, సచివాలయం కు వెళ్లి దరఖాస్తులు చేస్తున్నాడని, మాపై తప్పుడు, అబద్ధపు మాటలు చెబుతున్నాడని, తద్వారా మమ్మల్ని చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, 30 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన భూమిని ఆక్రమించేందుకు మాపై కక్ష కట్టి మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులు గురి చేస్తున్నారని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఇరుపక్షాలను పిలిపించి మా వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించి ,అధికారులతో విచారణ చేయించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు చిలకబత్తిని విజయ, చిలకబత్తిని రాములు, వీరమల్ల లక్ష్మయ్య, ఎండ్లపల్లి పెద్ద వెంకయ్య, అంబటి శ్రీను, వీరమల్ల శ్రీనివాస్, కొండా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడి భూమి పూజ కార్యక్రమంలో మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్



**-జమండ్లపల్లి గ్రామ ముదిరాజ్ పెద్దమ్మ గుడి భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే -డా భూక్యా మురళీ నాయక్.**
**-ముదిరాజుల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి..... ఎమ్మెల్యే డా.మురళీ నాయక్**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 06 (తరంగాలు)** నిన్న మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డ్ జామండ్లపల్లి గ్రామంలో ముదిరాజుల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి గుడి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ముదిరాజ్ కులస్తుల ఏ కార్యక్రమం చేసిన కుల ఆరాధ్య దైవంగా భావించే పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకోవాలని అలాగే అన్ని గ్రామాల్లో పెద్దమ్మ గుడు లు నిర్మించుకోవాలని, పెద్దమ్మ గుడులు ఐక్యమత్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి అని, జాతి ఐక్యత అభివృద్ధి కోసం పాటు పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, గ్రామ నాయకులు, కుల పెద్దలు, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతి చెందిన బానోత్ సుఖ్యా కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి...





**-గాయపడిన కూలీలకు కార్పొరేట్ వైద్యంతో పాటు 10 లక్షల ఆర్థిక సహాయం చేయాలి.**

**-క్షతగాత్రులకు తక్షణ వైద్య సదుపాయం అందించాలి**

**-బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ**




**చెన్నారావుపేట మార్చి 6 (తరంగాలు)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట జీడిగడ్డ తండాకి చెందిన మిర్చి పంట ఏరే వ్యవసాయ కూలీలు నర్సంపేట మండలం ఇటుకాల పల్లి ప్రాంతానికి ప్రయాణం చేస్తునటువంటి ఆటో వాహనం బోల్తా పడి భూక్యా సుఖ్య అనే వ్యవ సాయ కూలీ మరణించడం జరిగిందీ.మరణించిన భూక్య సుఖ్య కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్స్ గ్రెషియా అందించి ఆ కుటుంబాన్నిఆర్థికంగాఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.మిగతా ముగ్గురు కూలీలు సీరియస్ గా ఉండడంతో వరంగల్ ఎంజీఎంక ి తరలించడం జరిగిందీ.వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న కూలీల ఆరోగ్య పరిస్థితిని ఎంజీఎం సూపర్డెంట్ తో ఫోన్లో మాట్లాడి తెలుసుకున్నారు అనంతరం వారికి తక్షణం వైద్యసాయం అందించాలని కోరారుమిగత 36 మంది కూలీలు కాళ్ళు, చేతులు విరిగి , వివిధ గాయాలతో నర్సంపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. చనిపోయిన కూలీ కుటుంబ బాధ్యత ప్రభుత్వమే వహించాలిగత మూడున్నర సంవత్సరాల క్రితం కేసీఆర్ ప్రభుత్వము ఉన్నపుడు నర్సంపేట ప్రాంత వైద్య , సహకారం కొరకు కార్పొరేట్ వైద్యం అందిచాలనే లక్ష్యం తో మెడికల్ కళాశాల, అతిపెద్దదవాఖానఅందుబాటులోకి తీసుకు రావడం జరిగింది.ఇవాళ మార్పులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆసుపత్రుల్లో వైద్యులందరూ ఉన్న ఎలాంటి ఉపయోగాలు లేకుండా ఉంది.జీడిగడ్డ తండాలో 40 మంది ముత్తొజి పేట ప్రాంతంలో 12 మంది ప్రయాణికులకు గాయలవ్వడం జరిగింది.ఇలాంటి పెద్ద ఘటనలు జరిగినపుడు , ఇంత పెద్ద వ్యవస్థను ఉండి కూడా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యం అందించలేకపోతోందికబ్జాలు కాంట్రాక్టుల పైన ఉన్న శ్రద్ధ పేద ప్రజలకు వైద్యం అందించడంలో లేకపోవడం దురదృష్టకరం.లక్షల మందికి వైద్య సాయాన్ని అందించే అతిపెద్ద మెడికల్ వ్యవస్థను పట్టించు కోకపోవడం, ఎలాంటి సమీక్షలు జరపకపోవడంతో ప్రజలు ఆరోగ్యసేవలకు దూరమవుతున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి, పట్టణ పార్టీ బాధ్యులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అనధికార లే ఔట్ల క్రమబద్ధికరణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**కేసముద్రం, మార్చి06, (తరంగాలు)** లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని గత నాలుగేళ్ళగా పెండింగ్లో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించిందని ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25% రాయితీ ఇవ్వనుంది. నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించినందున మార్చి 31 లోగా ఈ రిజిస్ట్రేషన్ లను పూర్తి చేసుకున్న వారికి ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీ వర్తిస్తుందని ప్రతి ఒక్కరూ ఈ, అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నేడు ఒక ప్రకటన ద్వారా ప్రజలకు సూచించారు. 2020 సంవత్సరంలో రూ 1000/- కట్టి ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభమైంది. తమ ప్లాటు రెగ్యులరైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు ఫీజు నిర్నయిస్తారని, 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు, తమ తమ పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోగలరన్నారు. కావున ప్రజలు వారి యొక్క భూములను ఎలాంటి వివాదాలు లేకుండా ఉండేందుకు వారు నిర్మించుకునే గృహాలకు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు ఎల్.ఆర్.ఎస్ ఉపయోగపడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్దీకరణ చేసుకోవాలన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలన్నారు. అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా అనుమానాలు, ఇబ్బందులు ఎదురైతే సంబదిత మునిసిపల్, గ్రామపంచాయతీ కార్యాలయాలలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని, జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును వెనక్కి తీసుకోవాలి(ఎస్ కే యం)



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 06 (తరంగాలు)** వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును వెనక్కి తీసుకోవాలని ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసు అమలు చేయాలని కనీస మద్దతు ధర చట్టం ఎంఎస్పిని పార్లమెంట్లో ద్వారా చేస్తామన్న హామీని అమలు చేయాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం దేశవ్యాప్త నిరసన నిరసన దీక్ష దినం పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష దినం నిర్వహించడం జరిగింది దీక్షకు నిరసన దీక్షకు సంయుక్త కిసాన్ మోర్చా కమిటీ కన్వీనర్ కామ్రేడ్ గుజ్జు దేవేందర్ అధ్యక్ష వహించగా వక్తలుగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ జి సక్రు ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు ఏఐకేఎస్ ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు నల్లపు సుధాకర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సనప పొమ్మయ్యలు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 15 నెలల పాటు జరిగిన పోరాటానికి తలోగ్గిన కేంద్ర ప్రభుత్వం పలు ధాపాలుగా చర్చలు జరిపి చివరకు రైతాంగానికి ఎమ్మెస్ స్వామినాథ సిఫారస్ అమలు చేస్తూ కనీస మద్దతు ధర చట్టం పార్లమెంట్ ద్వారా తెస్తామని రైతు రుణ విముక్తి చట్టాన్ని తేస్తామని కేంద్ర విద్యుత్ సవరణ బిల్లు ను రద్దు చేస్తామని ఇక అనేక రకాల హామీలు రైతులకు ఇచ్చి. మూడవసారి కూడా అధికారంలోకి వచ్చిన నేటికీ హామీలను నెరవేర్చక పోగా మళ్ళీ మూడు నల్ల చట్టాలను దొడ్డిదారిన భారత నూతన వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లు ద్వారా ముందుకు తీసుకొస్తుంద ని ఆవేదన వ్యక్తం చేశారు ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టె బిల్లులను మోడీ ప్రభుత్వం ముందుకు తీసుకొస్తుంద ని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయని యెడల దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమం తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.వివిధ సంఘాల నాయకులు గునిగంటి రాజన్న మేక వీరన్న ఎస్కే బాబు భాస్కర్ రెడ్డి చింతకుంట వెంకన్న తో పాటుగా వీరికి సంఘీభావంగా కార్మిక సంఘాల నాయకులు కామ్రేడ్ హలావత్ లింగన్న రేష పెల్లి నవీన్ లు పాల్గొన్నారు

# రైల్వే ట్రాక్ పక్కన గుర్తు తెలియని శవం



**కేసముద్రం, మార్చి 06, (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం స్టేషన్ ఇంటికన్నె స్టేషన్ల మధ్య Cr.No 22/2025 తేది 06-03-2025 అందాదా 08:45 గంటల కన్నా ముందు ఒక గుర్తు తెలియని పురుషుడు వయస్సు సుమారు 35-40 సంవత్సరాలు KM.NO 418/26-28 డౌన్ లైన్ ఇంటికన్నే కేసముద్రం రైల్వే స్టేషన్ ల మధ్య ఏదో గుర్తు తెలియని రైలు బండి నుండి పడడం వల్ల శరీరం నడుము వద్ద తెగి కాళ్ళు, శరీరం వేరై చనిపోయినట్లున్నది. మృతుడు నలుపు రంగు లోయర్ ప్యాంట్, పసుపు రంగు టి-షర్ట్ ధరించి ఉన్నాడు.మృతుడు 5'2"ఎత్తు,చామన చాయ రంగు తో బొద్దుగా ఉండి కుడిపక్క చాతిపై VT అని పచ్చబొట్టు కలదు.మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు గాని గుర్తింపు పత్రాలు గాని లేవు.శవాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీ లో భద్రపర్చనైనది.ఏమైనా వివరాలు తెలిసినచో రైల్వే హెడ్ కానిస్టేబుల్ పి.రాజు, ఫోన్ నెంబర్ 9441557232, 8712658585 గారికి తెలియపరచగలరు.

## అత్యంతాదునిక వసతులతో విజేత ఇన్ లక్సరీ ప్రారంభోత్సవం సిహెచ్ ఆర్ ఆర్ కాంప్లెక్స్ ప్రారంభించిన..

**ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్,**






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 06 (తరంగాలు)** అత్యంతాదునిక వసతులతో నిర్మితమైన విజేత ఇన్ లక్సరీ సి హెచ్ ఆర్ ఆర్ సముదాయాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ ప్రారంభించారు. గురువారంనాడు స్థానిక బైపాస్ రోడ్డులోని చాపల రంజిత్ రెడ్డి కాంప్లెక్స్ నందు జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీ నాయక్, డా. చాపల రంజిత్ రెడ్డి ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు. నిర్వాహకులు జయంత్ రెడ్డి, నందకుమార్ రెడ్డి, రాజేష్ రెడ్డిలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్న మహబూబాబాద్ ప్రజలకు విజేత ఇన్ లక్సరీ రూమ్స్ అందుబాటులోకి రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో హైదరాబాద్ సిటీని తలపించే రీతిలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రూమ్స్ ఉన్నాయని అన్నారు. ఇక్కడికి వచ్చే టూరిస్టులకు, వీఐపీలకు స్పెషల్ సూట్స్ కూడా ఉపయోగపడతాయని నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇంకా ఈకార్యక్రమంలో డా. ప్రమోద్ రెడ్డి, డా. జగన్మోహన్ రావు, డా. అన్నపూర్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు, గోనె శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పియస్ మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ కుమారుడు ఉపేందర్ వివాహా వేడుకల్లో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ





**మార్చి 06 (తరంగాలు)** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లోని యం యన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు(ఎం) మండల ఎమ్మార్పియస్ కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ కుమారుడు ఉపేందర్ వివాహం గురువారం జరిగింది. ఈ వివాహా వేడుకల్లో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరు కావడం జరిగింది. ఆయనతో పాటు మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ,జిల్లా నాయకులు బొట్ల దేవదాస్ మాదిగ,సీనియర్ నాయకులు భూషి చంద్రయ్య మాదిగ, పట్టణ నాయకులు గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# జీడిగడ్డ గ్రామానికి చెందిన 40 మంది మిర్చి కూలీలు ప్రయాణిస్తూ ఉన్న మినీ ట్రక్ బోల్తా...

**చెన్నారావుపేట మార్చి 6 (తరంగాలు)**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో జీడిగడ్డ తండాకు చెందిన 40 మంది మిర్చి కూలీలు ప్రయాణిస్తున్న ట్రక్ బోల్తా, అందులో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉందనీ,ఇతరులకు స్వల్ప గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు.వివరాల్లోకి వెళితే గురువారం ఉదయం చెన్నారావుపేట మండలం జీడిగడ్డ గ్రామం నుండి సుమారు 40 మంది మిర్చి కూలీలు నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి ప్రాంతంలోని మిర్చి తోటలు ఏరడానికి ప్రయాణిస్తున్న నేపథ్యంలో కోనాపురం గ్రామ శివారులో ఓవర్ లోడ్ మరియు ఓవర్ స్పీడ్ కారణంగా ట్రక్ డ్రైవర్ చేతుల నుండి అదుపుతప్పి ట్రక్ బోల్తా పడడం జరిగింది. గమనించిన కోనాపురం గ్రామానికి చెందిన పోతరాజు లిట్టు 108 అంబులెన్స్ కు మరియు పోలీసులకు



సమాచారాన్ని అందించారు. యువకుడు కథనం ప్రకారం సుమారు కిలోమీటర్లు దూరం నుండే వాహనం అతివేగంతో రోడ్డుకు ఇరువైపులా ఊగుతూ వస్తూ బోల్తా పడిందని ఈ ప్రమాదాన్ని ఈ కారణం వాహనంలో అధిక సంఖ్యలో కూలీలు ప్రయాణించడమే అని తెలిపారు ఈ ఘటనలో బానోతు సూక్య నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మృతి చెందాడు ఈరియా అనే మరో వ్యక్తికి రెండు చేతులు విరగడంతో ఎం జీ ఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఈ ఘటనపై చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి స్పందించి ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన కూలీలను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వెంటనే సహకారంతో బోల్తా పడిన హక్కును లేపి చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు అలాగే వాహనంలో అధిక సంఖ్యలో కూలీలను తీసుకువెళ్లే ట్రక్కు డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు

## టాలెంట్ టెస్ట్ ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా విచ్చేయనున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ, మార్చి 06(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం,పట్టణంలోని జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్-2025 ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యని రావాలని టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కమలాకర్ ఆహ్వానించగా వారి ఆహ్వానాన్ని మన్నించి శనివారం ఉదయం 11:00 గంటలకు వస్తానని చెప్పడం జరిగిందని అన్నారు.ఆహ్వానించిన ఈ కార్యక్రమంలో జెఎస్ఎస్ సంస్థ చైర్మన్ మైదం భాస్కర్,టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కుంతావత్ కమలాకర్,పట్టణ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ఏజాజ్,మరియు సాగర్ రెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి పర్యటన

**పాలేరు ఆర్సీ 06మార్చి (తరంగాలు)**



పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి క్యాంపు కార్యాలయం ఉదయం 10.30గంటల నుంచి సుమారు ఒక గంట.మధ్యాహ్నం 02.00గంటల నుంచి సాయంత్రం 04.00గంటల వరకు ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో.ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తాంబూరి దయాకర్ రెడ్డి తెలిపారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 06,(తరంగాలు ):**
మండల కేంద్రంలో స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మాజీ ఎంపీటీసీ మంచాల భారతమ్మ మేనకోడలు అనుష , సాయి కుమార్ యాదవ్ వివాహమహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనానికి కొత్త వంట పాత్రలు



**డోర్నకల్ ఆర్సి, మార్చి 06 (తరంగాలు)**
మధ్యాహ్న భోజన పథకం లో వంట చేయడానికి వంట పాత్రలు మండలములో కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం నకు రావడం జరిగిందని మండల విద్యాధికారి రాంమోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 8 ప్రాథమిక పాఠశాల లు , 10 ప్రాథమికోన్నత పాఠశాల లు , 2 ఉన్నత పాఠశాల లు మరియు ఒక మోడల్ స్కూల్ పాఠశాలలకు వంట పాత్రలు రావడం జరిగిందని అన్నారు. ఈ పాఠశాల లకు ఇచ్చే వాటిలో 10 ,30,40 ,50 కేజీల అన్నం వండే పెద్ద గిన్నెలు , కూర గిన్నెలు , కూర/ సాంబారు బకెట్ లు , చెంచాలు , ప్లేట్ లు , స్టీల్ బేషన్ లు మొదలగు వంట పాత్రలు రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎం.ఐ.ఎస్.కోఆర్డినేటర్ భూక్యా లక్ష్మీ , సిఆర్పీ జక్కి రవి , మెసెంజర్ సైదులు పాల్గొన్నారు.

## లండన్ లో తెలుగువాడి సత్తా చాటిన పోశాల గణేష్

### యూనివర్సిటీ విద్యార్థి ఎన్నికలలో అంతర్జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక




**నర్సింహులపేట మార్చి 6 తరంగాలు**
మండలంలోని జయపురం గ్రామానికి చెందిన ఎల్ ఐ సి ఏజెంట్ పోశాల శ్రీనివాస్ -మీనా దంపతుల ఏకైక కుమారుడగు పోశాల గణేష్ లండన్ లోని టీ సాయిడ్ యూనివర్సిటీలో ఎంఎస్ చదువుతున్నాడు. యూనివర్సిటీలో విద్యార్థుల ఎన్నికల్లో భాగంగా 22,000 మంది విద్యార్థులు ఉండగా అందులో ప్రెసిడెంట్ పదవి కోసం 20 మంది పోటీపడ్డారు. 20 మంది పోటీ పడగా ఇందులో పోశాల గణేష్ తన ప్రత్యర్థి పై 400 ఓట్ల పై చిలుకు మెజార్టీతో గెలుపొందాడు. లండన్ లో తెలుగువాడి సత్తా చాటాడు. మహబూబాద్ జిల్లాలోని నర్సింహుల పేట మండలం జయపురం గ్రామానికి చెందిన పోశాల గణేష్ లండన్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ అధ్యక్షుడిగా ఎంపిక కావడంపై గ్రామస్తులు మండల ప్రజలు స్నేహితులు బంధువులు అభినందనలు తెలుపుతున్నారు.

## చి "క్రితిక ను ఆశీర్వదించిన వెన్నం శ్రీకాంత్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 06 (తరంగాలు)**
తెలంగాణ ఉద్యమకారుడు ధరావత్ భాస్కర్ నాయక్ కూతురు పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి క్రితికను ఆశీర్వదించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి.నిన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఐఎమ్ఏ హాల్ లో గూడూరు మండల వాసి తెలంగాణ ఉద్యమకారుడు నా ఆత్మీయ మిత్రుడు ధరావత్ బాస్కర్ నాయక్-అశ్విని గార్ల దంపతుల కూతురు క్రితిక మొదటి జన్మదిన వేడుకలలో పాల్గొని ఆశీర్వదిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి,ముక్కా లక్ష్మణ్ రావు,ఎబిఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు ఇనుగుర్తి సుధాకర్,మందుల రఘు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సీనియర్ పాత్రికేయుని జన్మదిన వేడుకలు




**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 6,(తరంగాలు)**
గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని ఓ ప్రైవేట్ హాల్లో ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు, మహా తెలుగు దినపత్రిక గ్రేటర్ వరంగల్ జిల్లా బ్యూరో అయిన ఈద శ్రీనాథ్ జన్మదిన వేడుకలు టీఎస్ జేయు యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్లకు అతీతంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ సీనియర్ జర్నలిస్టులు, పాత్రికేయులు పెద్ద ఎత్తున హాజరై శ్రీనాథ్ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోకల అనిల్ కుమార్, కంది మోహన్, మట్ట దుర్గాప్రసాద్, శ్రీధర్, ప్రభాకర్, గంగరాజు, కమటం వేణు, ఉమా శంకర్, జన్ను శ్యామ్, రాజు, నరేష్, యుగంధర్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఎం టి శాతవాహన నగర్ కాలనీ కొ అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ.

**కూకట్పల్లి మార్చి 06 (తరంగాలు)**



హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ ఎం టి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ కార్యాలయం ను ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ , కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ప్రారంభించిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు , వారితో పాటు యువజన నాయకులు డి. నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా "గోదాదేవి, వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం"



**కుత్బుల్లాపూర్ మార్చి 06 (తరంగాలు)**
జీడిమెట్ల 131:డివిజన్ గోదావరి హొమ్స్ లోని "వెంకటేశ్వర స్వామి దేవాలయం" నందు నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కలియుగ ప్రత్యక్ష దైవమైన ఆ వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సంపత్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, విజయ్ హరీష్, బాల మల్లేష్, రాజు యాదవ్, శ్రవణ్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్. తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి ఎస్. మాధవ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. వెంకటేశం, కోశాధికారి కె .రామాచారి, కాలనీవాసులు సుమేద్ సింగ్, రాంబాబు, సాయిబాబా, కిష్టయ్య, చంద్రారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# బిజినెస్

## బంగారం..బంగారమవుతోంది


**అందనంతగా రోజురోజుకూ పెరుగుదల**
**పది[గ్రాములు లక్షకు చేరడం ఖాయమంటున్న విశ్లేషకులు**
**పెళ్లిళ్ల సీజన్‌లో మరింత భారంగా ధరల పెరుగుదల**

న్యూఢిల్లీ



బంగారం..బంగారమవుతోంది. అందనంతగా రోజురోజుకూ ధరల పెరుగుదల కలవరానికి గురిచేస్తోంది. పది[గ్రాములు లక్షకు చేరడం ఖాయమంటున్న విశ్లేషకుల మాటలతో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. పెళ్లిళ్ల సీజన్‌లో మరింత భారంగా ధరల పెరుగుదల సామాన్యులకు భారంగా మారింది. ఇలా బంగారం, వెండి ధరలు అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నాయి. గత మూడు నెలల్లోనే బంగారం ధరలు అమాంతంగా పదివేలకు పైగా పెరిగాయి. దీంతో దాని దూకుడు ఎలా ఉందో గమనించవచ్చు. శుభకార్యాలు, పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరలు రోజు రోజుకు ప్రజలకు అందనంతగా పెరుగుతున్నాయి. బంగారం ధర పెరగడానికి అంతర్జాతీయ పరిణామాలు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారీఫ్‌హెచ్చరికలు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత, ఫెడ్? వడ్డీ రేట్లు వంటి అంశాలు పసిడి ధరల్లో హెచ్చుతగ్గులకు కారణమవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ బంగారం ధర భారీగా పెరిగిన నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో బంగారు ఆభరణాలు కొనుగోలు చేయడం తప్పనిసరి అవుతోంది. ప్రధాన నగరాలలో బంగారం ధరలు ఎలా అటుఇటుగా ఒకే రేట్లను పలుకుతున్నాయి. హైదరాబాద్‌లో ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 80,660గా ఉంది. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 87,990గా నమోదైంది. విజయవాడలో సైతం ఈ రేట్లే కొనసాగుతున్నాయి. విశాఖపట్నంలో కూడా ధరలు ఇలాగే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములు రూ. 80,810 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 88,140గా ఉంది. కోల్‌కతాలో ప్రస్తుతం 22 క్యారెట్ల పసిడి ధర రూ. 80,660 పలుకుతోంది. 24 క్యారెట్ల గోల్డ్.. 87,990గా ఉంది. ముంబై, బెంగళూరు, కేరళలోనూ ఇవే రేట్లు కొనసాగుతున్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల ధర 10 గ్రాములు రూ. 80,660 ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములు రూ. 87,990గా ఉంది. అలాగే పూణెలో 22 క్యారెట్ల గోల్డ్ రూ. 80,660 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ. 87,990గా నమోదైంది.

## ముంబైలో టెస్లా తొలి షోరూమ్.. నెల అద్దె ఎంతో తెలుసా..?.




లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. తన తొలి షోరూమ్‌ను దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని అద్దెకు తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు బుధవారం వెల్లడించాయి.సీఆర్‌ఈ మ్యాట్రిక్స్ వివరాల ప్రకారం.. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారు. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసింది. ఎలన్ మస్క్ సారథ్యంలోని టెస్లా భారత మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు ఎంతోకాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. భారత్ విధించే దిగుమతి సుంకాలు తమకు అడ్డంకిగా మారాయని టెస్లా గతంలోనే పేర్కొంది. అయితే, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తో భేటీ అయ్యారు. ఆ భేటీలో వాణిజ్య అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా టెస్లా భారత్‌లో ప్రవేశానికి సంబంధించిన కీలక అంశాలను కూడా ఇరువురూ ప్రస్తావించినట్లు సమాచారం. మోదీతో భేటీ అయిన రోజుల వ్యవధిలోనే టెస్లా ఈ చర్యలు చేపట్టడం విశేషం. ఇక భారత్‌లో తొలి రెండు షోరూమ్‌లను ఏర్పాటుకు దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాలను సంస్థ ఎంపిక చేసింది. ఇటీవలే నియామకాల ప్రక్రియ కూడా చేపట్టింది . కస్టమర్ రిలేటెడ్, బ్యాక్‌ఎండ్ జాబ్ సహా 13 ఉద్యోగాల భర్తీకి అభ్యర్థులు కావాలంటూ ప్రకటన ఇటీవలే చేసింది. ఇందులో సర్వీస్ టెక్నీషియన్, సలహాదారు పోస్టులు వంటి వాటికి ఢిల్లీ, ముంబై నగరాల్లో నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. మిగిలిన పోస్టులకు ఉద్యోగులను కేవలం ముంబై కేంద్రంగా తీసుకోనున్నట్లు ప్రకటనలో పేర్కొంది.


## మీషో ఫుట్‌వేర్ కేటగిరి విస్తరణ

హైదరాబాద్

పారగాన్, రిలాక్సో, లిబర్టీ లాంటి ప్రముఖ బ్రాండ్‌లను తాజాగా తమ పోర్టల్‌లో అందుబాటు లోకి తీసుకురావడం ద్వారా తమ ఫుట్‌వేర్ కేటగిరిని విస్తరించినట్లయ్యిందని ఈ-కామర్స్ సంస్థ మీషో తెలిపింది. దీంతో బ్రాండెడ్, అధిక నాణ్యత పాదరక్షలను మరింత అందుబాటులోకి తీసుకు రావడంతో ఇది తమ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొంది. ఈ బ్రాండ్‌లు 2025లో తమ సంస్థ గణనీయ వృద్ధికి దోహదం చేయనున్నాయని ఆ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది

## భారత్ కు ఛాంపియన్స్ ట్రోఫీ దక్కేనా.. !

**ఫైనల్ లో భారత్ తో తలపడనున్న న్యూజిలాండ్**
**ఇప్పటివరకు భారత్ పై కివీస్ దే పైచేయి**



ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఫస్ట్ సెమీ ఫైనల్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించింది. ఈ రెండు జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈ బిగ్ మ్యాచ్ దుబాయ్ వేదికగా ఆదివారం అంటే మార్చి 9 న జరుగుతుంది. భారత్, న్యూజిలాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో కెన్యాలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో భారత్ పై న్యూజిలాండ్ పై నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. ఇక 2021 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లోనూ భారత్ పై కివీస్ దే పై చేయి. ఈ మ్యాచ్ లో భారత్ ను న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. న్యూజిలాండ్ గెలిచిన రెండు ఐసీసీ టోర్నీలో భారత్ పైనే గెలవడం విశేషం. ఈ రెండు ఫైనల్స్ లో ఓటమికి ప్రతీకారం తీర్చుకోవటానికి భారత్ కు ఇది మంచి అవకాశం. భారత్ విషయానికి వస్తే 2002లో గంగూలీ కెప్టెన్సీలో శ్రీలంకతో కలసి జాయింట్ విన్నర్‌గా నిలిచింది. శ్రీలంక ఆతిధ్యమిచ్చిన ఈ టోర్నీ ఫైనల్ వర్షం కారణంగా జరగలేదు. 2013 లో భారత్ ధోనీ కెప్టెన్సీలో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెలిచింది. ఇంగ్లాండ్ వేదికగా జరిగిన ఈ ఫైనల్లో 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే భారత జట్టు, న్యూజిలాండ్ ఐసీసీ ఫైనల్స్‌లో తలపడటం ఇదేం తొలిసారి కాదు. గతంలో రెండు సార్లు ఫైనల్స్‌లో ఢీ కొన్నాయి. మొదటగా 2000 ఐసీసీ నాకౌట్ ట్రోఫీ ఫైనల్. ఈ పోరులో భారత్ పై న్యూజిలాండ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో క్రిస్ కెయిర్న్స్ అద్భుత సెంచరీతో (113 బంతుల్లో 102) మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడి విజయాన్ని లాగేసుకున్నాడు. అప్పుడు భారత జట్టుకు గంగూలీ సారథిగా వ్యవహరించగా, న్యూజిలాండ్ కు స్టీఫెన్ ఫ్లెమింగ్ సారథిగా వ్యవహరించాడు. మొదట భారత జట్టు 50 ఓవర్లలో 264/6 చేయగా.. అందులో గంగూలీ 117 శతకం బాదాడు. సచిన్ 69 పరుగులు చేశాడు. అయితే మిడిలార్డర్ లో రాహుల్ ద్రావిడ్, వినోద్ కాంబ్లీ, యువరాజ్ సింగ్ విఫలయమ్యారు. అనంతరం భారత జట్టు నిర్దేశించిన లక్ష్యాన్ని కెయిర్న్స్ సాయంతో న్యూజిలాండ్ ఛేదించింది. అయితే ఈ టోర్నమెంట్ తర్వాత నుంచి ఇప్పటివరకు న్యూజిలాండ్ ఒక్క వైట్-బాల్ ఐసీసీ టైటిల్ కూడా సాధించలేదు. 2015, 2019 ప్రపంచ కప్ ఫైనల్స్ కు చేరుకున్నప్పటికీ పరాజయాన్ని అందుకుంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో గ్రూప్ స్టేజ్ ఆఖరి లీగ్ మ్యాచ్ లో కివీస్ - జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో భారతే గెలిచింది. కానీ న్యూజిలాండ్ మాత్రం మనోళ్లపై గట్టిగానే ఒత్తిడిని తీసుకొచ్చింది. కాబట్టి ఈ సారి కూడా ఫైనల్ లో కివీస్ ను తక్కువ అంచనా వేయలేం.

## ఐపీఎల్ 2025 లో బీసీసీఐ కఠిన నిబంధనలు

**ఆటగాళ్ల క్రమ శిక్షణ కోసం కొత్త ఆంక్షలు!!**




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 త్వరలోనే మొదలు కానుంది. మొత్తం 10 ఫ్రాంచైజీలకు కొత్త నిబంధనలు అమలు చేయనుంది బీసీసీఐ. ఈ నిబంధనలు ఆటగాళ్లతో పాటు కుటుంబసభ్యులకు కూడా వర్తించనుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఇవి కాస్త కఠినమైన ఆంక్షలే. ఆటగాళ్లు ఇకపై టీమ్ బస్సులోనే ప్రయాణ చేయడం, కుటుంబసభ్యులు డ్రెస్సింగ్ రూమ్స్‌లో ప్రవేశించకూడదనే నిబంధనలు ఉన్నాయి. ఐపీఎల్‌లో పాల్గొనే ఆటగాళ్లు ప్రాక్టీసు కోసం టీమ్ బస్సులోనే ప్రయాణించాల్సి ఉంటుంది. వ్యక్తిగత వాహనాల్లో రాకూడదు. ఐపీఎల్ మ్యాచ్ అనంతరం జరిగే ప్రజంటేషన్ వేడుకల్లో స్లీవ్‌లెస్ జెర్సీలు ధరించకూడదు. ఫార్మల్ డ్రెస్సింగ్ ఉండాలి. ఇది పాటించకపోతే మొదటిసారి వార్నింగ్ ఇస్తారు. రెండోసారి జరిమానా విధిస్తారు. ఆటగాళ్లు తమ గుర్తింపు కార్డును విధిగా వెంట తెచ్చుకోవాలి. ఐపీఎల్ ప్రాక్టీసు రోజుల్లో కుటుంబసభ్యులు, స్నేహితులు డ్రెస్సింగ్ రూమ్‌లో ప్రవేశించడానికి వీల్లేదు. మ్యాచ్ ప్రాక్టీసు జరిగేటప్పుడు మాత్రమే సిబ్బందిని డ్రెస్సింగ్ రూమ్‌లోకి అనుమతిస్తారు. ఆటగాళ్ల స్నేహితులు, కుటుంబసభ్యులు ఇతర వాహనాల్లో ప్రయాణం చేయాలి. బౌండరీ లైన్ వెలుపల ఉన్న ఎల్‌ఈడీ బోర్డులపై బంతిని కొట్టకూడదని బీసీసీఐ హెచ్చరించింది. ఆటగాళ్లలో మరింత క్రమశిక్షణ పెంచేందుకే కఠినమైన నియమాలు అమలు చేస్తున్నట్టు బీసీసీఐ తెలిపింది.

# స్పోర్ట్స్

## వన్డేలకు గుడ్‌బై చెప్పిన బంగ్లాదేశ్ క్రికెటర్ ముష్ఫికర్ రహీమ్



బంగ్లాదేశ్ సీనియర్ క్రికెటర్ ముష్ఫికర్ రహీమ్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. సోషల్ మీడియా అకౌంట్ ద్వారా బుధవారం రాత్రి తన నిర్ణయాన్ని వెల్లడించాడు. తాజాగా జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీలో 37 ఏళ్ల రహీమ్ ఆడాడు. అయితే ఆ జట్టు గ్రూప్ స్టేజ్‌లోనే నిష్క్రమించిన విషయం తెలిసిందే. వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నానని, దేవుడికి కృతజ్ఞత చెప్పుకుంటున్నానని, ప్రపంచ స్థాయిలో తమ జట్టు పాక్షికంగా రాణించిందని, కానీ ప్రతిసారి జట్టు కోసం వంద శాతం అంకితభావంతో ఆడినట్లు చెప్పాడు. ఫేస్‌బుక్ పేజీలో రహీమ్ ఈ విషయాన్ని చెప్పాడు.2006లో వన్డేల్లో అరంగేట్రం చేశాడు రహీమ్. దాదాపు 20 ఏళ్లు ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 274 వన్డేలు ఆడాడు. బంగ్లా తరపున అత్యధిక వన్డేలు ఆడిన క్రికెటర్‌గా ముష్ఫికర్ రహీమ్ నిలిచాడు. అతను వన్డేల్లో 36.42 సగటుతో 7795 రన్స్ చేశాడు. బంగ్లా బ్యాటర్ తమీమ్ ఇక్బాల్ ఒక్కడే రహీమ్ కన్నా ఎక్కువ పరుగులు చేశాడు. ముష్ఫికర్ తన కెరీర్‌లో 94 టెస్టులు, 102 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టీ20ల నుంచి రహీమ్ రిటైర్మెంట్ ప్రకటించాడు. టెస్టుల్లో మాత్రం ఇంకా ఆడుతున్నాడు. 50 ఓవర్ ఫార్మాట్‌లో ముష్ఫికర్ రహీమ్ 9 సెంచరీలు, 49 హాఫ్ సెంచరీలు చేశాడు. గడిచిన కొన్ని వారాలు తన కెరీర్‌లో ఛాలెంజింగ్‌గా మారాయని, కానీ వాస్తవాన్ని గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రహీమ్ తెలిపాడు. బ్యాటర్‌గానే కాదు.. కీపర్‌గా కూడా రహీమ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. ముష్ఫికర్ తన వన్డే కెరీర్‌లో కీపర్‌గా 297 మందిని ఔట్ చేశాడు. ఆల్ టైం కీపర్ల లిస్టులో సంగక్కర, గిల్‌క్రిస్ట్, ధోనీ, బౌచర్ తర్వాత ముష్ఫికర్ నిలిచాడు.

MOVIES TIME

శుక్రవారం 7 ,మార్చి 2025

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper



# శ్రీలీలకు ఆఫర్ల మీద ఆఫర్లు..


శ్రీలీల ప్రధానంగా తెలుగు, కన్నడ సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తుంది. ఆమె 2017లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. 2019 కన్నడ కిస్‌తో పాటు తెలుగులో పెళ్లి సందడి, ధమాకా వంటి చిత్రాలతో మంచి పేరు తెచ్చుకుంది. తెలుగు ఉత్తమ నటిగా అవార్డును గెలుచుకుంది ఈ బ్యూటీ. తర్వాత తెలుగు వరుస సినిమాలు చేస్తు బిజీగా ఉన్న ఈ వయ్యారి గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం రండి.. 14 జూన్ 2001న డెట్రాయిట్ లోని మిచిగాన్ లో ఒక తెలుగు కుటుంబంలో జన్మించింది శ్రీలీల. బెంగుళూరులో పెరిగింది. ఆమె తల్లి స్వర్ణలత బెంగళూరులో గైనకాలజిస్ట్. స్వర్ణలత పారిశ్రామికవేత్త సూరపనేని శుభాకరరావుతో విడిపోయిన తర్వాత స్వర్ణలతకు లీల జన్మించింది. తన చిన్నతనంలోనే 5 ఏళ్ల వయసులో భరతనాట్యంలో శిక్షణ ప్రారంభించింది. ఆమె డాక్టర్ కావాలని కోరికతో 2022లో ఆమె చివరి పూర్తి చేసింది ఈ వయ్యారి. 2017లో చిత్రాంగద అనే తెలుగు హారర్ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ సినిమలో ప్రధాన పాత్రలో కనిపించిన సింధు తోలాని చిన్నప్పటి పాత్రలో నటించింది . తర్వాత కిస్ అనే కన్నడ చిత్రంతో తొలిసారి కథానాయకిగా కనిపించింది. 2021లో పెళ్లి సందడి సినిమాతో కథానాయకిగా తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది. ఇందులో ఈమె నటనకి సైమా వైదికపై మోస్ట్ ప్రామిసింగ్ న్యూకమర్ అవార్డు అందుకుంది. తర్వాత ధమాకా చిత్రంలో హీరోయిన్ గా నటించి బ్లాక్ బ్లాక్ బస్టర్ అందుకుంది. దీనికి సైమా ద్వారా ఉత్తమ నటి అవార్డు అందుకుంది. తర్వాత వరుస సినిమాలు చేసింది. 2023లో స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, వంటి సినిమాల్లో నటించగా భగవంత్ కేసరి మాత్రమే ఆకట్టుకుంది. 2024లో గుంటూరు కారంలో నటించిన అది ఆశించిన ఫలితాన్నిఅందుకోలేకపోయింది. అదే ఏడాది పుష్పా 2లో స్పెషల్ సాంగ్ చేసి అలరించింది. ప్రస్తుతం నితిన్ సరసన రాబిన్?హుడ్, రవితేజకి జోడిగా మాస్ జాతర, పవన్ కళ్యాణ్ పక్కన ఉస్తాద్ భగత్ ?సింగ్ చిత్రాల్లో నటిస్తుంది. అలాగే తమిళంలో శివ కార్తికేయన్ హీరోగా వస్తున్న పరాశక్తిలో కథానాయికగా నటిస్తుంది. వీటితో పాటు హిందీలో ఓ సినిమాకి సైన్ చేసింది.



# రామ్ చరణ్ కొత్త సినిమా నుండి జాన్వీ లుక్ రిలీజ్..

## - ఒక్కసారిగా పెరిగిన అంచనాలు

అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కూతురు జాన్వీ కపూర్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ధఢఖ్ సినిమాతో వెండితెర ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత ఒక్కో సినిమాలో తన టాలెంట్ చూపిస్తూ స్టార్ హీరోయిన్ అయింది. జాన్వీ కపూర్ సినిమాల కన్నా కూడా తన గ్లామర్‌తోనే అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఎప్పటికప్పుడు ట్రెండీ లుక్స్‌లో కనిపిస్తూ కుర్రాళ్ల హృదయాలు కొల్లగొడుతూ ఉంటుంది. గత ఏడాది ఎన్టీఆర్ 'దేవర' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఈ చిన్నది ఈ చిత్రంలో తన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టింది.ప్రస్తుతం రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న ఆర్‌సీ16లో కూడా జాన్వీ కపూర్ కథానాయిక. అయితే ఈ రోజు జాన్వీ కపూర్ పుట్టిన రోజు (మార్చి 6) కాగా, నేడు ఈ అమ్మడు 28వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ క్రమంలో అభిమానులు, సెలబ్రిటీలు జాన్వీకపూర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేస్తున్నారు. అలానే ఆర్‌సీ 16 చిత్ర బృందం కూడా జాన్వీకి వెరైటీగా విషెస్ తెలియజేసింది.. మూవీలోని ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో జాన్వీకపూర్ కుడి చేత్తో మేకపిల్లను ఎత్తుకోగా, ఎడమ చేత్తో గడ్డి మొక్కను పట్టుకుని చిరునవ్వులు చిందిస్తూ వెళుతుంది.. ప్రస్తుతం ఈ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఇది చూసిన నెటిజన్స్ జాన్వీ కేక పెట్టిస్తుందిగా అని కామెంట్ చేస్తున్నారు.



# ఛావా' తెలుగు విడుదలను ఆపండి.

## - నెల్లూరు కలెక్టర్‌కి విజ్ఞప్తి.!

బాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ అందుకున్న ఛావా సినిమాను తెలుగులో విడుదల చేయనున్న విషయం తెలిసిందే. మార్చి 07న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా విడుదలకు ముందే చిక్కుల్లో పడింది. ఈ సినిమా తెలుగు వెర్షన్ విడుదలను ఆపివేయాలంటూ ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ జియా ఉల్ హక్ నేతృత్వంలోని బృందం నెల్లూరు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ లేఖలో ఛావా చిత్రం విడుదలను ఆపివేయాలని ఈ చిత్రం చరిత్రను వక్రీకరించి చిత్రీకరించబడిందని, దీని విడుదల వల్ల రాష్ట్రంలో మత సామరస్యం దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు.ఈ వినతిపత్రంపై నెల్లూరు జిల్లా కలెక్టర్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. అయితే సినిమా విడుదలపై తుది నిర్ణయం స్థానిక అధికారులు సెన్సార్ బోర్డు అభిప్రాయాల ఆధారంగా ఉండే అవకాశం ఉంది. మరోవైపు ఈ విషయం సోషల్ మీడియాలో కూడా విస్తృత చర్చకు దారితీసింది, కొందరు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తుండగా.. మరికొందరు ఫెడరేషన్ ఆందోళనలను సమర్థిస్తున్నారు. ఛావా సినిమా విషయానికి వస్తే.. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది. శంభాజీ మహరాజ్ పాత్రలో బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించగా.. రష్మిక మందన్నా కథానాయికగా నటించింది. ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా రూ.450 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.



# 'డాన్ 3' నుంచి తప్పుకున్న కియారా.!

కియారా తల్లి కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. నటుడు సిద్ధార్థ్ మల్హోత్రాతో 2023లో కియారాకు వివాహం కాగా.. తాజాగా తాము పేరెంట్స్ కాబోతున్నట్లు ఈ జంట ప్రకటించింది. ప్రెగ్నెన్సీ కారణంగానే ఈ ప్రాజెక్ట్ నుంచి కియారా తప్పుకున్నట్లు తెలిసింది. దీంతో డాన్ 3లో కొత్త హీరోయిన్ కోసం మళ్లీ వెతకడం మొదలుపెట్టారు చిత్రనిర్మాతలు. మరోవైపు డాన్ 3ని వదులుకున్న కియారా తన ఇతర ప్రాజెక్టులైన వార్ 2(హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్), టాక్సిక్(కేజీఎఫ్ యష్) చిత్రాల షూటింగ్‌ను పూర్తి చేసే పనిలో ఉంది. ఈ సినిమాల అనంతరం పూర్తిగా విరామం తీసుకుని అమ్మతనాన్ని ఆస్వాదించాలని చూస్తున్నట్లు సమాచారం. బాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో డాన్ 3 ఒకటి. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు ఫర్హాన్ అక్తర్ దర్శకత్వం వహించబోతుండగా.. రణవీర్ సింగ్ డాన్ పాత్రలో నటించబోతున్నాడు. ఈ సినిమా 'డాన్' ఫ్రాంచైజీలో మూడవ భాగం, ఇంతకుముందు షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్' (2006), 'డాన్ 2' (2011) చిత్రాలకు కొనసాగింపుగా ఈ చిత్రం రాబోతుంది. అయితే ఈ సినిమాలో కథానాయికగా కియారా అద్వానీని చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి కియారా తప్పుకున్నట్లు బాలీవుడ్ సినీ వర్గాల సమాచారం.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**